# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 58 | శనివారం 01-03-2025 | పేజీలు : 12 | వెల-6





# వాహనదారులకు వాత

**పెరిగిన జరిమానాల భారం**

**రహదారి నిబంధనలు పాటించకపోతే జేబుకు చిల్లు**

**నేటి నుంచి మోటారు వెహికల్ చట్టం సవరణ అమలు**



రహదారి భద్రత నిబంధనలు పాటించకపోతే జేబుకు చిల్లు పడనుంది. కేంద్ర ప్రభుత్వం సవరించిన మోటారు వెహికల్ చట్టం శనివారం నుంచి రాష్ట్రంలో అమలు కానుంది. ఇకపై ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలి. వెనుక కూర్చున వారు సైతం హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలి. రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికల్ చట్టంలో అనేక మార్పులు చేసింది. అందులో భాగంగా జరిమానాలను భారీగా పెంచింది. వాహనాలను నడిపేవారు నిబంధనలు పాటించకపోతే పెద్దమొత్తం లో చలానాల భారం పడనుంది. డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు దగ్గర ఉంచుకొని తనిఖీలలో సహక రించాలని ఎస్పీ దామోదర్ కోరుతున్నారు. ఉదాహరణకు గతంలో హెల్మెట్ లేకుండా వాహనచోదన చేస్తే రూ.135 జరిమానా కాగా ప్రస్తుతం రూ.1,000కి పెంచారు.

మార్చి నెల చివరి నాటికి

# నామినేటెడ్ పదవుల భర్తీ



2లో

మంగళగిరి-తెనాలి-నారా కోడూరు

# రోడ్లకు మహర్దశ...


**కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల నిర్మాణం, మరమ్మతులు**

**మంగళగిరి- తెనాలి- నారా కోడూరు మధ్య 4 లేన్ రోడ్డుగా విస్తరణ**

**రూ.1 కోటి 12 వేలు విడుదల**



కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంగళగిరి-తెనాలి-నారా కోడూరు మధ్య రోడ్లకు మహర్దశ పట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలో కీలక రోడ్లు, ప్రజలు నిత్యం రాకపోకలు అధికంగా సాగించే మార్గాలైన తెనాలి-గుంటూరు వయా నారా కోడూరు, తెనాలి-విజయవాడ వయా మంగళగిరి రహదారుల విస్తరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రకు ఉత్తర్వులు జారీ చేసింది.



వరంగల్ ఎయిర్ పోర్టుకు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

**ఎయిర్ స్ట్రిప్ నుంచి విమానాశ్రయంగా అప్ గ్రేడ్**

చివరి దశకు 253 ఎకరాల భూసేకరణ

సీఎం కృషి ఫలించింది: మంత్రి కోమటిరెడ్డి

భూసేకరణలో సహకరించిన వారికి కృతజ్ఞతలు: కొండా సురేఖ

తెలంగాణ పల్లె వెలుగు

వరంగల్ వాసుల ఎయిర్ పోర్టు కల ఫలించబోతోంది. కేంద్రం అధికారికంగా మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించడానికి ఆదేశాలు జారీ చేసింది. రన్ వే నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే పనులు ప్రారంభిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరును విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలని గతంలోనే ప్రతిపాదనలు పంపగా, తాజాగా కేంద్రం

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**నిమిషం లేటైనా నో ఎంట్రీ**

**సీసీ కెమెరాలతో నిఘా**

**సెల్‌ఫోన్లు నిషేధం**

2లో






**సంక్షేమానికి పెద్దపీట**

**రైతులు, పేదలకు సూపర్ సిక్స్ పథకాలతో భారీ లబ్ది**

**వెలిగొండకు ఆశించిన స్థాయిలో లేని కేటాయింపులు**

**జలజీవన్, సూక్ష్మ సేద్యంకు ప్రాధాన్యం**

**దొనకొండ కారిడార్‌పై నమ్మకం**

**కేశవ్ బడ్జెట్‌పై జిల్లావాసుల్లో మిశ్రమ స్పందన**

**పెదవి విరుస్తున్న ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు**

సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ శుక్రవారం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర (2025-26) వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రవ్యాప్తంగా అమలయ్యే సంక్షేమ, అభివృద్ధి అంశాలతో జిల్లాకు భారీగానే లబ్ధి చేకూరనుంది. ప్రత్యేకించి సూపర్ సిక్స్ హామీల అమలు ద్వారా రైతులు, మహిళలు, ఇతర పేదవర్గాల్లోని లక్షలాది కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందనున్నాయి. అయితే జిల్లా ప్రజలు ప్రత్యేకించి పశ్చిమ ప్రాంతవాసుల చిరకాల వాంఛ అయిన వెలిగొండ ప్రాజెక్టుకు మాత్రం ఆశించిన స్థాయిలో కేటాయింపులు లభించలేదు. మొత్తం సుమారు రూ.3.22 లక్షల కోట్లకుపైగా భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో ఇప్పటికే ఉన్న పింఛన్‌లు, దీపం, రేషన్ సరుకులు, గృహ నిర్మాణం, ఎన్టీఆర్ వైద్యసేవలు వంటి సంక్షేమ పథకాలను కొనసాగించనున్నట్లు ప్రకటించారు. ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి రైతుకు రూ.20వేల వంతున అన్నదాత సుఖీభవ, చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేల ప్రకారం తల్లికి వందనం పేరుతో తల్లుల ఖాతాలకు నగదు జమ, మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే రూ.10వేల భృతి రూ20వేలకు పెంపు, ఎస్సీ,ఎస్టీలు, చేనేతపై ఆధారపడిన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, బీసీలకు వివిధ స్వయం ఉపాధి పథకాల ద్వారా జిల్లాలోని ఆయా వర్గాల ప్రజలకు భారీగా లబ్ది అందనుంది. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతోపాటు విస్తారంగా మైక్రో ఇరిగేషన్ అమలు వల్ల జిల్లాలో ఆరకొర సాగునీటి వనరులతో అవస్థలు పడుతున్న రైతులకు మేలు చేకూరనుంది. జలజీవన్ మిషన్‌ను 2028 వరకు పొడిగించడంతో పాటు భారీగా రాష్ట్రవాటా నిధులను సమకూర్చుకునేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చూపడం జిల్లాలో నీటి కోసం అల్లాడుతున్న ప్రజానీకానికి ఊరట కలిగిస్తున్నాయి. దొనకొండ పారిశ్రామిక కారిడార్ విషయం బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించడం ఉపశమనం కలిగిస్తోంది.

**వెలిగొండకు నిరాశే** బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టుకు ఆశించిన స్థాయిలో కేటాయింపులు లేవు. కేవలం రూ.309 కోట్లను మాత్రమే కేటాయించారు. ఐదేళ్ల వైసీపీ కాలంలో రూ.వెయ్యి కోట్లు కేటాయించి రూ.850 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. చివరి ఏడాది అయిన 2023-24 లో ఆ ప్రభుత్వం అతి తక్కువగా రూ.101 కోట్లు కేటాయించి కేవలం రూ.26 కోట్లు మాత్రమే వెచ్చించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పనుల్లో కదలిక వచ్చింది. 2024-25 బడ్జెట్‌లో సుమారు రూ.393.49 కోట్లు కేటాయించింది. అందులో పనుల కోసం సుమారు రూ.248 కోట్లు కేటాయించగా రూ.250కోట్లకుపైగా ఖర్చు చేశారు.

# తొలి 'పద్దు' పొడిచింది



రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌లో ఉమ్మడి కృష్ణాకు భారీ ఊరట

రాజధాని అమరావతి అభివృద్ధికి మ్యాచింగ్ గ్రాంట్

రూ.6 వేల కోట్ల నిధుల కేటాయింపుపై సర్వత్రా హర్షం

విజయవాడ ఎయిర్‌పోర్టు పెండింగ్ బకాయిలకు మోక్షం

మచిలీపట్నం పోర్టుకు మ్యాచింగ్ గ్రాంట్, మౌలికానికి నిధులు

విజయవాడ మెట్రోరైల్ ప్రక్రియకు వీలుగా కేటాయింపులు

కృష్ణాడెల్టా ఆధునికీకరణ పనులు, చింతలపూడికి సాంత్వన

తల్లికి వందనం ద్వారా ఇరు జిల్లాలకు రూ.900 కోట్ల లబ్ధి

జయహో అమరావతి.. రూ.6 వేల కోట్ల కేటాయింపులు

**ఐదేళ్ల ఆశలకు తొలి'పద్దు' పొడిచింది. రాజధాని అమరావతి సహా ఉమ్మడి కృష్ణా? జిల్లాకు భారీ ఊరట లభించింది. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కృష్ణా ఎన్టీఆర్ జిల్లాలవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమం, మౌలికం జోడింపుగా బడ్జెట్ కేటాయింపులు జరపటంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ విమానాశ్రయం, బందరు పోర్టు, మెట్రోరైల్ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్ ఊతం ఇవ్వగా, కృష్ణాడెల్టా ఆధునికీకరణకు తోడ్పాటునిచ్చింది. భూ సేకరణలకు కూడా కేటాయింపులు జరపటంతో అమరావతి నూతన రైల్వేలైన్, మెట్రో రైల్, జాతీయ రహదారి ప్రాజెక్టులు పరుగులు పెట్టనున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ఇన్సెంటివ్‌ల ప్రకటనతో స్టార్టప్స్‌కు బీజం పడనుంది.**

-మిగతా 2లో

రాజధాని అమరావతికి రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించారు. రాజధానిలో రూ.41 వేల కోట్లతో ఏడీబీ, ప్రపంచబ్యాంకు, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ వంటి ఆర్థిక సంస్థల అప్పుతో పనులు చేపడుతున్న విషయం తెలిసిందే. వీటికి అదనంగా రాజ?ధాని ప్రాంత పరిధిలో చేపట్టాల్సిన పనులకు రూ.6వేల కోట్లు కేటాయించారు. అమరావతి అభివృద్ధి పనులకు తీసుకుంటున్న రుణం నేపథ్యంలో మ్యాచింగ్ గ్రాంట్‌గా కూడా కొంత రాష్ట్ర ప్రభుత్వం చూపాల్సి ఉంటుంది. అలాగే, అమృత సిటీలో భాగంగా అమరావతికి కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత మ్యాచింగ్ గ్రాంట్‌ను కలపాల్సి ఉంటుంది. ఇవికాకుండా రాజ?ధాని ప్రాంతంలో అవసరాల ప్రాతిపదికన చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను వినియోగిస్తారు. అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్),

# తొలి 'పద్దు' పొడిచింది

ఇన్నర్ రింగ్‌రోడ్డు (ఐఆర్ఆర్)కు సంబంధించి అనుబంధంగా చేపట్టాల్సిన అనుసంధాన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను వినియోగించే అవకాశం ఉంది.

**ఎయిర్‌పోర్టు, బందరు పోర్టు.. భలే సపోర్టు** బడ్జెట్‌లో గంపగుత్తగా కేటాయింపులు జరిపినప్పటికీ విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం, మచిలీపట్నం పోర్టుకు రూ.200 కోట్ల మేర ప్రయోజనం కలగనుంది విజయవాడ విమానాశ్రయానికి సంబంధించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో భాగంగా ఇళ్ల నిర్మాణానికి తొలి విడతగా ఇవ్వాల్సిన నిధులు, ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన రైతులకు కౌలు బకాయిలు, నిరాశ్రయులై అద్దె ఇళ్లలో ఉంటున్న వారికి అద్దె బకాయిలు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన బకాయిల క్లియరెన్స్‌కు రూ.100 కోట్ల మేర కేటాయింపులు జరిపారు. దీంతో విజయవాడ ఎయిర్‌పోర్టుతో ముడిపడిన ఐదేళ్ల సమస్యలకు పరిష్కారం లభించింది. మచిలీపట్నం పోర్టు పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం వాటాగా చెల్లింపులు, ఇతర నిర్వహణ అంశాలకు సంబంధించి రూ.100 కోట్లు కేటాయింపులు జరిపింది.

**మౌలిక రంగం.. ఇక వేగం** మౌలిక రంగ ప్రాజెక్టులు పరుగులు పెట్టేందుకు వీలుగా భూ సేకరణలకు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. విజయవాడలో మెట్రోరైల్ ప్రాజెక్టుతో పాటు విజయవాడ-నాగపూర్ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా జక్కంపూడి-ఖమ్మం వరకు 30 కిలోమీటర్ల నాలుగు వరసల గ్రీన్‌ఫీల్డ్ హైవే కు సంబంధించి ఉన్న స్వల్ప భూ సమస్యల పరిష్కారానికి సైతం మార్గం సుగమమైంది.

**జల్‌జీవన్‌ను జేజేలు** జల్‌జీవన్ మిషన్ స్కీమ్‌లో భాగంగా ఉమ్మడి క ృషా?జిల్లాలో రూ.6 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా ఈ మేరకు అంచనాలు వేశారు. మొదటి విడతగా జల్‌జీవన్ మిషన్ స్కీమ్‌కు తన మ్యాచింగ్ గ్రాంట్‌గా రూ.2,800 కోట్ల కేటాయింపులు జరపటంతో ఉమ్మడి క ృషా?జిల్లాలో ఉన్న అత్యవసర పరిస్థితుల రీత్యా రూ.500 కోట్ల వరకు నిధుల కేటాయింపులు జరిగే అవకాశం ఉంది. ప్రకాశం బ్యారేజీ నుంచి క ృషా?జిల్లాకు మంచినీటి సరఫరాకు సంబంధించిన ప్రాజెక్టుకు అడుగులు పడనున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో బ్యాలెన్స్ పనులకు మార్గం సుగమం కానుంది. రెండు జిల్లాల్లో తలసరి నీటి వినియోగ పెంపునకూ ఇది దోహదపడుతుంది.

**ఐటీ.. రిటర్న్** రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రలో ప్రధానంగా విజయవాడ, కేసరపల్లి వంటి ప్రాంతాల్లో ఐటీ పరిశ్రమల జోష్ నెలకొంది. తాజాగా ఐటీ , ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ప్రభుత్వం ఇన్సెంటివ్స్‌ను ప్రకటించ డంతో కొత్త ఐటీ పరిశ్రమలకు మార్గం ఏర్పడింది. వైసీపీ హయాంలో ఇన్సెంటివ్‌లను రద్దు చేయటంతో ఐటీ పరిశ్రమలు కుదేలయ్యాయి. చాలావరకు వెనక్కి వెళ్లిపోయాయి. తాజా బడ్జెట్‌లో ఇన్సెంటివ్‌లను ప్రకటించటంతో విజయవాడలో గతంలో ఖాళీ అయిన ఐటీ కాంప్లెక్స్‌లలో కొత్త స్టార్టప్‌లకు అవకాశం కలగనుంది. కేసరపల్లిలోని ఏస్ అర్బన్- ఏపీఐఐసీ హైటెక్ సిటీలో కూడా ఖాళీ అయిన స్థానంలో కొత్తగా ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు దారులు పరుచుకున్నాయి. దీంతో పాటు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఐటీ మంత్రిగా ఉన్న నారా లోకేశ్.. గన్నవరంలోని మేథ టవర్ పక్కనే మరో టవర్‌కు శంకుస్థాపన చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే దీని నిర్మాణం పూర్తయింది. గత ఐదేళ్లూ వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టడం వల్ల చిన్నచిన్న పనులు పూర్తికాలేదు. ఇన్సెంటివ్‌ల ప్రకటనతో కొత్త సంస్థలు వచ్చే అవకాశం ఉండటంతో ఈ టవర్ కూడా పూర్తయ్యే అవకాశముంది.

**తల్లికి రూ.900 కోట్ల వందనాలు** ఈ బడ్జెట్‌లో తల్లికి వందనం పథకానికి కేటాయింపులు చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 2,98,135 మంది అర్హులైన విద్యార్థులు, క ృషా?జిల్లాలో 3 లక్షల మంది అర్హులైన విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ కలిపి రూ.900 కోట్ల మేర ప్రయోజనం కలగనుంది. కిందటి వైసీపీ హయాంలో అమ్మఒడి పథకం కింద 2021-22 ఆర్థిక సంవత్సరంలో మూడో విడతగా తల్లులకు రూ.552 కోట్ల మేర జమ చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.501 కోట్లు జమ చేశారు. దీనిని బట్టి చూస్తే 3, 4 విడతల నాటికే రూ.51 కోట్ల మేర కోత పెట్టారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో భాగంగా ఉమ్మడి క ృషా?జిల్లాలో రెట్టింపు లబ్ధి కలగనుంది.

# ఊరట అంతంతే!

దీంతో 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు భారీ ఉంటాయని, 2026 జూన్‌కు నీరు ఇస్తామన్న సంకేతాలు ప్రభుత్వ పెద్దలు ఇచ్చారు. అలా నీరు ఇవ్వాలంటే నిర్వాసితులకు కనీసం రూ.800 కోట్లు, పనుల కోసం రూ.300 నుంచి రూ.400 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు.

**ఇలాగైతే పనులు ముందుకెలా?** వెలిగొండకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఉంటుందని ప్రజలు ఆశించారు. కానీ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు అన్ని వర్గాలను నిరాశపరిచింది. కేవలం రూ.309.13 కోట్లు మాత్రమే కేటాయించింది. గత బడ్జెట్ కన్నా కూడా దాదాపు 25శాతం నిధులు తగ్గించి వేశారు. నిర్వాశితులకు గత బడ్జెట్‌లో కేటాయింపు చూపి ఖర్చుచేయని రూ.80 కోట్లు చూపించగా పనుల కోసం రూ.191 కోట్లు కేటాయించారు. అంత పెద్ద ప్రాజెక్టుకు కీలకమైన ప్రస్తుత తరుణంలో ఇంత తక్కువగా నిధులు కేటాయిస్తే పనులు ఎలా ముందుకు సాగుతాయి, నిర్దేశిత కాలంలో నీరు ఎలా ఇవ్వగలరు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక గుండ్లకమ్మ ప్రాజెక్టుకు గత బడ్జెట్‌లో రూ.13 కోట్లు కేటాయించగా ఈసారి రూ.15.50 కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలోని కొరిశపాడు ఎత్తిపోతల పథకానికి గత బడ్జెట్‌లో రూ.1.50 కోట్లు మాత్రమే కేటాయించగా ఈ సారి రూ.8.65 కోట్లకు పెంచారు.

**గతేడాది కన్నా తక్కువే** పాలేరు రిజర్వాయర్‌కు ఏమాత్రం కేటాయింపులు లేకపోగా మధ్యతరహా ప్రాజెక్టులైన రాళ్లపాడు, మోపాడు, కంభం ట్యాంకులు, ఒంగోలు సీఈ పరిధిలో ఉన్న పోతురాజు కాలువ అభివ ృద్ధి పనులకు నిధుల ఊసే కనిపించలేదు. మొత్తం ఇక్కడి సీఈ పరిధిలో బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కోరుతూ అధికారులు నివేదించగా ఇంచుమించు రూ.1,100 కోట్లు కేటాయింపు అవకాశం ఉన్నట్లు సంకేతాలు తొలుత అందాయి. కానీ బడ్జెట్‌లో రూ.507.16 కోట్లు మాత్రమే ఇచ్చారు. అందులోనూ సాగర్ కుడికాలువ మొత్తం, అలాగే ఎడమ కాలువ పరిధిలోని రాష్ట్రంలో ఉన్న ప్రాంత పర్యవేక్షణ ఇక్కడి సీఈ పరిధిలోనే ఉండగా వాటికి సంబంధించి కేటాయింపు రూ.137 కోట్లు మాత్రమే ఉంది. ఉమ్మడి జిల్లాలోని వెలిగొండ, గుండ్లకమ్మ, కొరిశపాడు ఎత్తిపోతల ఇతరత్రా అన్నింటికి కలిపి రూ.369 కోట్లు మాత్రమే కేటాయించారు. అదే గతేడాది రూ.441.14 కోట్లు కేటాయింపు చేశారు.


## మంచి మాట

నిశ్శబ్దముగా వుండు" ఎందుకంటే నాణెము ధ్వని చేసినంతగా నోట్లు చేయవు.. విలువ కలిగినవి అలానే వుంటాయి. **పి.వి.సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)**

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

జిల్లాలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభంకానున్నాయి. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్ష జరగనుంది. ద్వితీయ సంవత్సరం వారికి సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మొత్తం 42,439 మంది విద్యార్థులు హాజరు కానుండగా వీరిలో 21,624 మంది ప్రథమ, 20,815 మంది ద్వితీయ సంవత్సరం వారు ఉన్నారు. అందుకోసం 67 కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాల్లోని అన్ని గదులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను విజయవాడలోని ఇంటర్మీడియెట్ బోర్డు, ఒంగోలులోని ఆర్ఐవో కార్యాలయానికి అనుసంధానం చేశారు. పరీక్షలు జరిగే విధానాన్ని ఈ కేంద్రాల నుంచి నేరుగా వీక్షించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజూ ఉదయం 9గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. 8.30కు విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారు. పరీక్ష మొదలైన తర్వాత నిమిషం లేటైనా విద్యార్థులను లోపలికి అనుమతించరు. జిల్లాలో కంభం, పెద్దారవీడు, అర్ధవీడు, ఎర్రగొండపాలెం, గిద్దలూరులోని కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. కాపీయింగ్‌ను నిరోధించేందుకు ప్రత్యేక ద ృష్టిని కేంద్రీకరించారు. పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు మూడేసి చొప్పున ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. వీటికి అదనంగా ఆర్ఐవో, డీఈసీ సభ్యులు, జిల్లా పరిశీలకులు, బోర్డు అధికారులు, కలెక్టర్, జిల్లా అధికారులు కూడా కేంద్రాలను తనిఖీ చేయనున్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను నిషేధించారు. మరోవైపు ఆర్ఐవో కార్యాలయలో కంట్రోలు రూంను కూడా ఏర్పాటు చేశారు. అందుకోసం 08592-281275 నెంబరును కేటాయించారు.

# ములుగు బాలాజీ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు





**ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 28 (పల్లె వెలుగు )** ములుగు జిల్లాలోని బాలాజీ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కే. రజినీకాంత్ గారి ఆధ్వర్యంలో పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయురాలైన సుక ృత మేడం. అనూష మేడం. శిరీష మేడం. మరియు ఉపాధ్యాయులు పూరి?oదర్ . సురేష్ . రతన్ సింగ్ . రాకేష్ శర్మ. వీరి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత సైన్స్ సెమినార్ నిర్వహించి వారికి ప్రథమ ,ద్వితీయ బహుమతులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కే. రజనీకాంత్ గారు మాట్లాడుతూ పరిశోధనతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగుపడుతుందని, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తి పెంచడం సైన్స్ టీచర్ ప్రథమ కర్తవ్యం అని, మన జీవితంలో అన్నీ అంశాలలో సైన్స్ కు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరికి లక్ష రూపాయల జరిమానా విధింపు



**కేసముద్రం, ఫిబ్రవరి 28 పల్లె వెలుగు,** కేసముద్రం మండలం లో బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరికి లక్ష రూపాయలు జరిమానా విధించినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు. గిర్ని తండాకు చెందిన బానోతు పద్మ, అమీనాపురంకు చెందిన ఆంగోతు జ్యోతిలు బైండోవర్ ఉల్లంఘించినందుకు కేసముద్రం తహశీల్దార్ దామోదర్ యాభై వేల రూపాయలు చొప్పున ఇద్దరికీ కలిపి లక్ష రూపాయలు జరిమాన విధించినట్లు సిఐ తెలిపారు. గతంలో వీరిద్దరూ నాటు సారాయి అమ్ముతూ దొరకడంతో కేసు నమోదు చేసి తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని, అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద బానోత్ పద్మ, ఆంగోతు జ్యోతి లను కేసముద్రం తహశీల్దార్ ముందు శుక్రవారం ప్రవేశపెట్టగా, చేరో యాభై వేల రూపాయల జరిమానా విధించడంతో జరిమానాను ప్రభుత్వమునకు చాలన్ ద్వారా చెల్లించారని గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు. ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం నాటు సారా కేంద్రాలపై, నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, చెక్కర, ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని, స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్త ృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై శీలం రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, యుగంధర్, నరేష్, వెంకన్న, బాలక ృష?, దేవేందర్, కిషోర్, సాయిరాం, గద్దర్ లు పాల్గొన్నారు.

### మార్చి నెల చివరి నాటికి

# నామినేటెడ్ పదవుల భర్తీ

**మహానాడు నాటికి పార్టీ కమిటీల పూర్తి**

**పక్కన తిరిగేవారిని కాదు...పార్టీ కోసం పనిచేసేవారిని రికమండ్ చేయండి**

**పార్టీలో ఏ స్థాయి నేతైనా కుటుంబ సాధికార సారథిలో ఉండాలి.**

**కార్యకర్తలకు రుణపడి ఉంటా...5 ఏళ్లు అరచకాలను తట్టుకుని నిలబడ్డారు.**

**సుదీర రాజకీయాల్లో ఉండాలంటే నిత్యం ప్రజల్లో ఉండాలి**

**ప్రత్యర్థులకు అవకాశం**

**కలిగేలా ఎమ్మెల్యేలు, ఎంపీలు మాట్లాడొద్దు**

**వివేకా హత్య ఘటన కుట్ర రాజకీయాలకు ఒక కేస్ స్టడీ**

**కుట్ర, మోసం, ఫేక్ రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకున్న వాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలి**

**టీడీపీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు కీలక సూచనలు చేసిన సీఎం**

**అమరావతి చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 28 పల్లె వెలుగు,** మార్చిలోగా నామినేటెడ్ పదవులు, మే నెలలో జరిగే మహానాడు నాటికి పార్టీ కమిటీలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నామినేటెడ్ పదవులకు ఎమ్మెల్యేలతో తిరిగే వారిని కాకుండా పార్టీ కోసం కష్టపడ్డవారిని ఎంపిక చేయాలని సూచించారు. ఆలయ కమిటీ ఛైర్మన్, ఏఎంసీలు కమిటీలు మార్చిలోపు పూర్తి చేస్తామని అన్నారు. సమర్థులకే కో-ఆపరేటివ్ అధ్యక్ష పదవులు ఇవ్వాలని, ఎమ్మెల్యేలు, ఎంపిలు నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదనలు పోర్టల్‌లో వెంటనే పెట్టాలని, మీరు ఇవ్వాల్సిన డాటా మీరు ఇవ్వకుండా పదవులు అంటే కుదరదని అన్నారు. పనిచేసిన వారికి గుర్తింపు ఇచ్చేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. ఎప్పుడూ లేని విధంగా పార్టీ సభ్యత్వాలు కూడా కోటి దాటాయన్నారు. అసెంబ్లీ కమిటీ



హాలులో శుక్రవారం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం కీలక సూచనలు చేశారు. 'నేను రుణపడి ఉంది కార్యకర్తలకే. వారి ప్రాణాలు తీసినా, వేధించినా, కొట్టి కేసులు పెట్టినా పార్టీతోనే ఉన్నారు. కేడర్‌ను కాపాడుకోవడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నేతలతో సమావేశాలు నిర్వహించండి. పంచాయతీ కమిటీలు, మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలతో సమావేశం నిర్వహించాలి. కార్యకర్తలను ఎంపవర్ చేస్తే మీకు తిరుగుండదు. మనల్ని నమ్ముకున్న వారిని మనం గౌరవించాలి. టీడీపీకి బీసీలు వెన్నెముకగా ఉంటూ వస్తున్నారు. అందుకే ఎస్టీ, ఎస్సీలతో పాటు బీసీలకు కూడా ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా ఇవ్వబోతున్నాం. దీనికి రూ.2 వేల కోట్ల అదనంగా ఖర్చు అవుతుందని అధికారులు చెప్పారు...ఎంతైనా పర్వాలేదని ఈ నిర?యం తీసుకున్నాం.' అని సీఎం అన్నారు.

**కసరత్తు చేసి బడ్జెట్ రూపకల్పన** ఎంతో కసరత్తు చేసి బడ్జెట్ ప్రవేశపెట్టాం. సూపర్-6 హామీల అమలకు ప్రాధాన్యం ఇచ్చాం. పెన్షన్లకే ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈ కార్యక్రమాలన్ని నెలలో మొదటి తేదీన ప్రజల్లోకి వెళ్లి వివరించాలి. త్వరలో ఎమ్మెల్యేలతో ముఖాముఖి నిర్వహిస్తా. మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలవాలి అనుకుంటే ప్రతిష్టను పెంచుకోవాలి. కేంద్రమంత్రులు కూడా నెలకు రెండుమూడు సార్లు జిల్లాలకు అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పుడు మనం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా ప్రజల్లో చర్చించాలి. అన్నదాత, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించాం. మే నుంచి వాటిని అమలు చేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇవ్వబోతున్నాం. విధి విధానాలు తయారు చేశాక మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం కూడా అమలు చేస్తాం.

# ముమ్మరంగా ముఖ్యమంత్రి ప్రోగ్రాం ఏర్పాట్లు

## పిన్ టూ పిన్ పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పల్లె వెలుగు, వనపర్తి జిల్లా ప్రతినిధి** మార్చ్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్న సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఆయన పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ దగ్గరుండి పర్యవేక్షించారు. జన సమీకరణకు సంబంధించి ఆయా మండలాల నాయకులతో ప్రత్యేకంగా మాట్లాడి ఏర్పాట్లకి సంబంధించిన ఆదేశాలను జారీ చేశారు. అధికారులతో సమన్వయం చేస్తూ మొదటిసారి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలన్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాల సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం, ముఖ్యమంత్రి అద్దెకు ఉంటు విద్యాభ్యాసన చేసిన పార్వతమ్మ ఇంటి పరిశీలన, క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు, జూనియర్ కళాశాల ఆవరణలో చేపట్టే శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి హోదాలో మొట్టమొదటి సారిగా నియోజకవర్గానికి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి క ృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పట్ట నాయకులు ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు జె వసంత కుమారి పదవి విరమణ సభ



**శామీర్ పేట్ పల్లె వెలుగు, ఫిబ్రవరి 28:** శామీర్ పేట్ మండల లోని విద్యాధికారి,తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె వసంత కుమారి పదవి విరమణ సభ తూంకుంట లోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి పంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు . ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (%=ూ%)మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి శుక్రవారం హాజరై ఉపాధ్యాయ వ ృత్తిలో సుమారు 36 సంవత్సరాలు పలు పాఠశాలలలో సేవలందించి పదవి విరమణ పొందిన శామీర్ పేట్ మండల విద్యాధికారి,తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె వసంత కుమారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి,వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.

# స్వచ్ సర్వేక్షన్ గురించి అవగాహన






**నాగారం పల్లె వెలుగు, ఫిబ్రవరి 28:** నాగారం పురపాలక మున్సిపల్ కమిషన్ అధ్వర్యంలో రాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు నిర్వ హించటం జరిగింది. ఇట్టి కార్యక్ర ్మంలో కమిషనర్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్వామి అయ్యి చెత్త మరియు ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చుడిద్దలంటే ప్రజలకంటే పిల్లలే ముఖ్యమని మొక్కయి వంగనిదే మనైవంగున అలాగే పసి వయసులోనే స్వచ్ సర్వేక్షన్ గురించి అవగాహన సందేశించారురు. కార్యక్రమములో కమిషనర్ ఎస్ . భాస్కర్ రెడ్డి , హెడ్ మాస్టర్ యం. జమదగ్ని .డిఆర్‌సిసి కన్సల్టెంట్ విజయ లక్ష్మి మరియు విపుల్ , పాఠశాల విద్యార్థులు ,మున్సిపల్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి, కొత్త ఆవిష్కరణలకు పునాది వేయాలి



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు, ):శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో సిగ్మా 14వ జాతీయ స్థాయి సాంకేతిక సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ సమ్మేళనం విద్యార్థులకు ఒక విశిష్ట వేదికను అందించడమే కాకుండా, వారి సాంకేతిక నైపుణ్యాలను, స ృజనాత్మకతను మరియు నాయకత్వ లక్షణాలను ప్రదర్శించే అరుదైన అవకాశాన్ని కల్పించింది. “ఎమ్మినెన్స్” అనే థీమ్‌తో రూపుదిద్దుకున్న ఈ ఏడాది సమ్మేళనం, నూతన ఆవిష్కరణలు, పరిశోధన అభివ ృద్ధికి ప్రేరణగా నిలిచింది.ఈ కార్యక్రమానికి డా. ఎం. శాంతిరాముడు , శాంతిరామ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై, సమ్మేళనం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఆయన సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. భూమి సూర్యుని చుట్టూ తిరిగే ప్రక్రియ ద్వారా శక్తిని ఉత్పత్తి చేయగలమా అనే ప్రశ్నను తన విద్యార్థిదశలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తన ప్రొఫెసర్‌ను అడిగిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.ప్రస్తుతం శాస్త్రవేత్తలు భూమి గమనాన్ని ఉపయోగించి శక్తిని ఉత్పత్తి చేయగలమని నిర్ధారించారని తెలిపారు. విద్యార్థులు స ృజనాత్మకంగా ఆలోచించి, కొత్త ఆవిష్కరణలకు పునాది వేయాలని ఆయన సూచించారు.డా. డి.వి. అశోక్ కుమార్, ఆర్జీఎం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్, పాల్గొని, విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం నేత ృత్వంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ రెండు రోజుల సాంకేతిక సమ్మేళనంలో మొదటి రోజు సాంకేతిక ఈవెంట్లు, రెండవ రోజు కళా, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మొదటి రోజు సాంకేతిక క్విజ్, సాంకేతిక డిబేట్, సర్క్యూట్ మాస్టర్స్, ఛాలెంజ్ ఏ%×%, పేపర్ ప్రెజెంటేషన్, మరియు ఐడియాథాన్ వంటి పోటీలను నిర్వాహకులు చేపట్టారు. రెండవ రోజు కళా సాంస్క ృతిక విభాగంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేలా పాటల పోటీ, న ృత్యం, సుడోకు పజిల్ పరిష్కారం, చిత్రలేఖనం, అగ్ని విహీన వంటల పోటీ, ఖజానా వేట (ట్రెజర్ హంట్), మెహందీ కళ (హెన్నా హాండ్స్), ఫ్యాషన్ షో, ఫోటోగ్రఫీ పోటీ, స్టాండప్ కామెడీ వంటి విభాగాల్లో పోటీలను నిర్వహించారు.ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా 20 వ్యాపార ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. విద్యార్థులు ఈ స్టాళ్ల ద్వారా తమ వ్యాపార ఆలోచనలను ప్రదర్శించి, పరిశ్రమ నిపుణుల అభిప్రాయాలను సేకరించారు. విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలు, పరిశోధనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణ ప్రేరణ కలిగించేందుకు ఈ వేదిక దోహదపడింది.సింపోసియం ప్రొసీడింగ్స్‌ను ముఖ్య అతిథి విడుదల చేయగా, ప్రదర్శన స్టాళ్లను ఆయన ప్రారంభించారు. విద్యార్థుల ఉత్సాహం, హాజరు, మరియు ప్రదర్శించిన ప్రతిభను చూసి అతిథులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కన్వీనర్లు డా. వై. మల్లికార్జునరావు ,డా. బి. శేషయ్య (బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి) నడిపించగా, సహ



కన్వీనర్లు డా. జి. సౌమ్య (అసోసియేట్ ప్రొఫెసర్) మరియు డా. బి. హారిత (గణితశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్) కీలక పాత్ర పోషించారు. అలాగే, ఇతర విభాగాధిపతులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహాయపడ్డారు.ఈ సాంకేతిక సమ్మేళనం విద్యార్థులకు నూతన ఆలోచనలకు ప్రేరణ కలిగిస్తూ, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తల మార్గదర్శకత్వాన్ని అందించేందుకు ఒక అదుతేమైన వేదికగా నిలిచింది. భవిష్యత్తులో పరిశోధనలు, స్టార్టప్ సంస్క ృతి, ఆవిష్కరణలు, మరియు సాంకేతికతను సమగ్రంగా అనుసంధానం చేసేలా ఈ సమ్మేళనం విద్యార్థులకు దిశానిర్దేశం చేసింది.ఈ వేడుక విజయవంతం కావడానికి క ృషి చేసిన అన్ని విద్యార్థులు, అధ్యాపకులు, నిర్వాహకులు, మరియు మద్దతుదారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన సిగ్మా - ఎమ్మినెన్స్ విద్యార్థుల భవిష్యత్తు అభివ ృద్ధికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ, విద్య మరియు పరిశ్రమ మధ్య అనుసంధానాన్ని మరింత బలపరిచింది.

# పార్కుల్లో ని పరికరాలకు మరమ్మత్తులు చేయించండి.



## కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28 పల్లె వెలుగు, నగరంలోని పార్కుల్లోని మరమ్మత్తులకు గురైన పరికరాలను సరి చేయాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోని ఏర్పాటు చేస్తున్న మల్టి స్పోర్ట్స్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణ పనులను, జగజ్జీవన్ రామ్ పార్కు ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. జగజ్జీవన్ రామ్ పార్కు లో వాకర్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామన్నారు. పాడైన ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ పరికరాలు మరమ్మత్తులు చేయాలని అన్నారు. మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. స్వఛ్ సర్వేక్షన్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వఛ్ సర్వేక్షన్ లో తిరుపతిని ఉత్తమ ర్యాంకు సాధించేందుకు సహకరించాలని అన్నారు. మల్టి లెవెల్ స్పోర్ట్స్ ఫెసిలిటీ సెంటర్ ను నిర్మాణ పనులు ఆలస్యం కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అధికారులు పర్యవేక్షించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్నమయ్య కూడలి వద్ద మరుగుదొడ్లను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట



సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈఈ రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.లు రాజు, మధు, మహేష్, రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఏఈకాం ప్రతినిధి బాలాజి, తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం



ప్రొద్దుటూరు పల్లె వెలుగు, ఫిబ్రవరి, 28 కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ సమగ్ర అభివ ృద్ధికి కొత్త దిశ అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు ఈ సందరరేగా ఆయన కార్యాలయంలో మాదాసు మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక 2025-26 ?3.22 లక్షల కోట్ల బడ్జెట్ శాసనసభలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర అభివ ృద్ధిని వేగవంతం చేస్తూ వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, మహిళా సంక్షేమం, బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమం, హౌసింగ్ వంటి కీలక రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయించి పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చారన్నారు. ప్రతి కుటుంబానికి 25 లక్షలు వైద్య భద్రత కల్పించడం జరిగిందన్నారు. బీసీల సంక్షేమానికి ?47,456 కోట్లు కేటాయించి బీసీలకు వెన్నుముకగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. నిరుద్యోగులకు నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ శాఖకు ?1,228 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు ఆసరాగా ఉంటుందన్నారు. పాఠశాల విద్యాశాఖకు నిధులు కేటాయించడమే కాక ఉచిత విద్యుత్ అందించడం పేద విద్యార్థులకువిద్యను ప్రోత్సహించడమేనన్నారు.

## స్వస్థలికి నారాసింహుడు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 28 పల్లె వెలుగు, తన కళ్యాణ మహోత్సవానికి భక్తజనులను ఆహ్వానిస్తూ జరిగిన పారువేట ముగించుకొని నేడు అహోబిలం చేరుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రతి ఏడు జరిగే ఈ వైనాన్ని ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు విజయ్ తన కుంచ ద్వారా చిత్రించారు చిత్రం పలువురు నరసింహ స్వామి భక్తులను ఆకట్టుకోవడం జరిగింది.

## రెడ్ జోన్ మినహా జిల్లా అంతటా గుడ్లు చికెన్ నిరభ్యంతరంగా తినవచ్చు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28 పల్లె వెలుగు, రెడ్ జోన్ లో మినహా జిల్లా అంతటా గుడ్లు, చికెన్ నిరభ్యంతరంగా తినవచ్చు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పశ్చిమగోదావరి గోదావరి జిల్లా వేల్పూరు గ్రామములోని క ృషా? నందం కోళ్ల పారం నుండి ఒక కిలోమీటర్ పరిధిలో,పెదతాడేపల్లి గ్రామములోని రామ లక్ష్మి కోళ్ల పారం నుండి ఒక కిలోమీటర్ పరిధిలో మిన హా జిల్లాలోని అన్ని గ్రామాలలో గుడ్లు మరియు చికెన్ అమ్ముట, కొనుటకు ఏ విధమైన ఆంక్షలు లేవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజలు ఏ విధమైన అపోహలు లేకుండా ఉడికించిన గుడ్లు, ఉడకబెట్టిన కోడి మాంసము తీసుకోవచ్చని తెలిపారు. చికెన్ మరియు గుడ్లు షాపులు, రెస్టారెంట్ యజమానులు వ్యాపారాలు కొనసాగించ వచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## కల్తీ నీరు తాగి ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



కర్నూలు పల్లె వెలుగు... ఆత్మకూరు పట్టణంలో నిన్న జరిగిన సంఘటన కల్తీ నీరు తాగి ఇద్దరు వ్యక్తులు మ ృతి చెందడం బాధాకరమన్న కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంకొక నలుగురికి కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. నంద్యాల జిల్లాబీ శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణం నీళ్లతోట వీధిలో ఈ సంఘటన జరగడం జరిగింది.కాలనీవాసులందరు కూడా మూడు నెలల నుంచి మున్సిపల్ అధికారులకు మా వాటర్ కలుషితం అవుతుందని చెప్పినా పట్టించుకోకపోవడం మాత్రం చాలా దురద ృష్టకరం.ఇద్దరు చనిపోవడానికి కారణం ముఖ్యంగా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి.వీళ్ళు ఎక్కడ కూడా శానిటేషన్ గురించి పట్టించుకోకపోవడంతోనే ఈ ప్రాబ్లం.అంటే వాళ్ళ కాలనీవాసులు చెప్పినా కూడా రహమతుల్లా అతని వయసు 43 సంవత్సరాలు షేక్ 50 సంవత్సరాలు ఇద్దరు కూడా మ ృతి చెందడానికి మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యమే కారణం.తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ విషయములో పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితికి దారి తీసింది.కానీ టిడిపి నాయకులందరూ కూడా వేరే విషయాల మీద బిజీగా ఉండడంతోనే.మున్సిపల్ మంత్రి నారాయణ ని కోరేదొకటే ఇమీడియట్గా మూడు నెలల నుంచి వారి ఆవేదనను ఎందుకు మీ వాళ్ళు పట్టించుకోలేదు. ఎందుకు మీ వాళ్ళు పట్టించుకోలేదు విచారించి కచ్చితంగా చర్యలు తీసుకోండి.అంతకుముందే ఆ పరిస్థితి ఉన్నప్పుడుఎందుకుపట్టించుకోలేకపోయినారు.వాళ్ళు ఇద్దరు చనిపోయిన తర్వాత ఈరోజు మొత్తం ఆత్మకూరులో డ్రైనేజీ క్లీన్ చేయడం మొత్తం జరుగుతుంది. ఈ విషయాన్ని పట్టించుకోవాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేస్తున్నా. మ ృతి చెందిన కుటుంబలకి కూటమి ప్రభుత్వం కచ్చితంగా నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.

## వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి పట్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంతాపం



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు, ) :నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కలుషిత నీరుతాగి ఇద్దరు మృతి చెందడం పట్ల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శు క్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. మ ృతులు రహంతుల్లా (50), శివపురం గ్రామానికి చెందిన బసిరూన్ (60) ఆత్మకూరులో బంధువుల ఇంటికి వచ్చి కలుషిత నీరు తాగి మ ృతి చెందడం భాధేస్తోందని ఎంపీ శబరి అన్నారు. మ ృతులకు సంతాపం తెలిపి , వారి కుటుంబ సభ్యులకు ఎంపీ శబరి సానుభూతి తెలిపారు. వెంటనే పారిశుధ్య పనులు మెరుగుపరచాలని, బాధితులకు అన్ని వైద్య సేవలు అందించాలని, పారిశుద్ధ్య పనులు మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు . అస్వస్థతకు గురైన ఆరుమందికి మెరుగైన వైద్యం అందించాలన్నారు.వాంతులు, విరే చనాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో ఇద్దరు మ ృతి చెందారన అన్నారు.

## గ్యాస్ అయిపోయింది ఇంటి నుండి క్యారియర్ తెచ్చుకోండి

### -జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్






నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 .పల్లె వెలుగు, రాష్ట్ర వ్యాప్తంగా చిన్న పిల్లలను స్కూల్ కు అలవాటు చేయడం కోసం అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.వారికోసం సొంత భవనాలు వేతనాలు ఏర్పాటు చేశారు కానీ జిల్లాలో మండలాలలో గ్రామాల్లో పట్టణంలోని కొన్ని వార్డుల్లో కొందరు నిర్వాహకులు గ్యాస్ రాలేదు బియ్యం లేవు అని కొంటె సాకులు చెబుతు వున్నారు అలాంటి సంఘటన బండి ఆత్మకూరు మండలం కుమ్మరి కుంట లో 6వ అంగన్వాడీ సెంటర్ లో చిన్న పిల్లలను పంపిస్తే క్యారియర్ ఇచ్చి పంపాలని తల్లులకు చెప్పడం చాలా విడ్డురంగా ఉందని నాయకులకు మొరపెట్టుకున్నారు.అనంతరం జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్ లలో తనిఖీలు నిర్వహించడం లేకపోవడం తో ఇలాంటి సంఘటన లు జిల్లా వ్యాప్తంగా కోకొలలుగా వున్నాయి ఈ మధ్య కాలంలో సిరివెళ్లా గ్రామం లో ఇలాగే జరిగితే పై అధికారులే అంగన్వాడీ సెంటర్ నిర్వాహకురాలు విలేకరులపై మాపై కేసు నమోదు కోసం పోలీస్ స్టేషన్ ఆశ్రయించారుని ఈ సందర్భంగా తెలియజేశారు ఇకానైనా జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహిస్తారా లేకపోతే కలెక్టర్ కి మాదగ్గర వున్నా ఆదారాలను రోజుకు ఐదు సెంటర్లు అక్రమాలను బయటపెట్టమనీ వారు హెచ్చరించారు.

## ఏపీ బడ్జెట్ ను తాము స్వాగతిస్తున్నాము




శిరివెళ్ల ఫిబ్రవరి 28. పల్లె వెలుగు.. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలోని కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టడం చూస్తే అదుతేంగా ఉందని తాము తెలియజేసుకుంటున్నామని నీ బడ్జెట్ అన్ని రంగాల వారిని ద ృష్టిలో ఉంచుకొని అందరికీ సంత ృప్తినిచ్చే విధంగా ఉందని, సూపర్ సిక్స్ పథకాల అమలకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని అటు సంక్షేమం ఇటు అభివ ృద్ధి రెండు కళ్ళల్లా రాష్ట్రం అభివ ృద్ధి పై దూసుకుపోయే విధంగా ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్ ఉందని తాను తెలియజేసుకుంటున్నామని సిరివెళ్ల జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ భాషా తెలియజేశారు.

# కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు





### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు
### పైప్‌లైన్, కొళాయిల వద్ద లీకేజీలను అరికట్టాలి
### మురుగు కాలువల్లో తక్షణమే మరమ్మత్తులు

కర్నూలు పల్లె వెలుగు,.... నగర పరిధిలోని కాలనీల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. శుక్రవారం 46వ నరసింహారెడ్డి నగర్‌లో వివిధ కాలనీల్లో కమిషనర్ విస ృతంగా పర్యటించారు. ఆయా కాలనీల్లో పూడికతీత పనులు, ధ్వంసమైన మురుగు కాలువలు, కేసి కాలువ వద్ద రక్షణ వలయంలను పరిశీలించారు. వాటికి మరమ్మతులు చేపట్టాలని, వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి వ ృథాకు ఆస్కారం లేకుండా తక్షణమే పైప్‌లైన్, కొళాయిల వద్ద లీకేజీలను అరికట్టాలని పేర్కొన్నారు. అలాగే వివిధ కాలనీల్లో మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. అంతకన్నా ముందు ఆయన కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అదేవిధంగా నెహ్రూ నగర్, పోస్టర్ కాలనీ, ఎస్టిబిసి గ్రౌండ్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు, డిఈఈ గంగాధర్, ఏఈ నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మద్రిపాడుఫిబ్రవరి 28 పల్లె వెలుగు : నందవరం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ నారాయణ తెలిపారు.ఫిబ్రవరి 25నుంచి మార్చ్ 31వరకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు,ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20 న నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్ష ఫీజు ఓసి ,బీసీ విద్యార్దులకు150 రూపాయలు,ఎస్సి ,ఎస్టీ విద్యార్దులకు 75 రూపాయిలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.ప్రవేశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు మరియు ఇతర వివరాల కొరకు 6300603066 నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని అన్నారు.



## బంగాళాఖాతంలో తీవ్ర భూకంపనలు



మంత్రాలయం ఫిబ్రవరి28 పల్లె వెలుగు,. (ప్రతినిధి) బంగాళాఖాతంలో తాజాగా సంభవించిన భూకంపం తీవ్రత రిక్టరు స్కేల్ పై 5.1గా రికార్డు అయ్యింది. 19.52 ఉత్తర అక్షాంశం 88.55 తూర్పు రేఖాంశం మధ్య 27వ తేదీ తెల్లవారుజామున 6 గంటల10 నిమిషాలకు భూమి ప్రకంపించినట్లు నేషనల్ సెల్మాలజీ సెంటర్ వెళ్ళడించినట్లు విశ్వసనీయ సమాచారం.

## 52 శాతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి...

## సిబ్బంది పనితీరు బేష్..ఏడి ఆంజనేయు..



పల్లె వెలుగు. వెలుగోడు: మండలం స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఆత్మకూరు ఏడి ఆంజనేయ రైతు సేవ కేంద్రం సిబ్బందికి సమీక్ష సమావేశం మరియు సామర్ధ్య పెంపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఈ-పంట నమోదు ఈకేవైసి నందు జిల్లాలో వెలుగోడు మొదటి స్థానంలో ఉన్నందున సిబ్బందిని అభినందించారు, పిఎం కిసాన్ లబ్ధిదారులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ 52% పూర్తి చేశారు మిగిలిన వారిని త్వరగా రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి, మరింత మెరుగైన పనితీరు కనబరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి అంజిత్ కుమార్ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పథకమును సద్వినియం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28, పల్లె వెలుగు జిల్లాలోని పశువుల రైతులు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకమును సద్వినియం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం గోడపత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మార్చి ఒకటి నుండి మార్చి 30 వరకు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి వలన పశువులకు తీవ్రమైన జ్వరం మరియు నీరసం, నోటి నుండి తీగల మాదిరి చొంగ, నోరు మరియు కాలి గిట్టల మధ్య పుండ్లు, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశువులు ఈసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని కారణంగా పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం ఘనంగా తగ్గిపోవడం – రైతుకు ఆర్థిక నష్టం, పాలు త్రాగే దూడలలో మరణాలు, వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవడం జరుగుతుందన్నారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వేయించడం వలన పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వత నివారణ, మగ పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా అరికట్టడం, దూడల్లో మరణాలు తగ్గించి, ఆరోగ్యంగా ఎదగడానికి ప్రయోజనాలు కలుగుతాయన్నారు. నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా నాలుకంటూ వ్యాధి నివారణ టీకాను ఇప్పించాలన్నారు. బ్రూసెల్లోసిస్ వ్యాధి వలన పశువులకు జ్వరం, బలహీనత, చూడి ఆఖరి దశలో గర్భస్రావం, గర్భస్రావ మట్టు, మాయ వేయకపోవడం, చూడి నిలవకపో వడం, మగ పశువులలో వ ృషణాల వాపులు, కీళ్ళవాపు, వంధత్వం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని కారణంగా పశువుల గర్భస్రావాలు, మాయ మరియు పాల ద్వారా ఇతర జంతువులకు వ్యాపిస్తుందని, వ్యాధి సోకిన పశువుల నుండి మనుషులకు సోకుతుందన్నారు. బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ మరియు నియంత్రణకు పశుసంవర్ధక శాఖ అన్ని పశువైద్యశాలలో లేదా పశుపోషకుని ఇంటి వద్దనే సంవత్సరానికి మూడు విడతలుగా



ఉచితంగా బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయటం జరుగుతుందన్నారు. 4 – 8 నెలల వయస్సు గల పెయ్య దూడలకు తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. పాలను ఎల్లప్పుడూ బాగా మరిగించి వినియోగించుకోవాలన్నారు. వ్యాధిగ్రస్థ పశువు మిగిల్చిన మేత, గర్భస్రావ మట్టు, మాయ, పిండాలను గొయ్యి తీసి పూడ్చిపెట్టాలని తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి కె.మురళీక ృష?, డిడి జవ్వారు హుస్సేన్, సహాయ సంచాలకులు గేదెల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మార్చి 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు




## ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## పరీక్షా కేంద్రాలలో తాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ ఉండాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు ..మార్చి 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు..చీఫ్ సూపరింటెండెంట్ లు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు.. గత 3 సంవత్సరాల్లో జరిగిన సంఘటనల ద ృష్ట్యా సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని, ఈ కేంద్రాల్లో సజావుగా పరీక్షలు జరిగేలా పోలీసులు, తహసీల్దార్ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్ లు వెళ్లి, పరిశీలించి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.. 39 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. స్టోరేజ్ పాయింట్ లను కూడా ముందుగానే చూసుకోవాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. స్టోరేజ్ పాయింట్ వద్ద క్వశ్చన్ పేపర్ ప్యాకెట్ లను తీసుకునే సమయంలో ఎగ్జామినేషన్ తేది, సబ్జెక్టు , పేపర్ కోడ్, మీడియం లను అక్కడే వెరిఫై చేసుకోవాలన్నారు.. ఎగ్జామినేషన్ సెంటర్ లో ఉన్న ప్రతి రూమ్ లో ఎగ్జామినేషన్ టైం టేబుల్ ను పెట్టాలన్నారు..జిరాక్స్ షాప్ సెంటర్లు పరీక్ష కేంద్రాల వద్ద లేకుండా కార్మిక శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వాచ్



లను పరీక్ష కేంద్రాల లోపలికి తీసుకొని రాకుండా చీఫ్ సూపరింటెండెంట్ లు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు... ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటి సౌకర్యం, లైటింగ్ సౌకర్యాలు ఉన్నాయా? లేదా? ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు..మాల్ ప్రాక్టీసెస్, మాస్ కాపీయింగ్ లాంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటు విద్యార్థి భవిష్యత్తుకు, ఇటు మీ కెరియర్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. వాల్ లేని హైస్కూళ్ల కు ఎస్టిమేట్లు వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, ఎగ్జామినేషన్ నోడల్ ఆఫీసర్ చంద్రభూషణ్, డిప్యూటీ డిఈవో లు, చీఫ్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యోగాల పేరుతో మోసపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలి.




జమ్మలమడుగు పల్లె వెలుగు ఫిబ్రవరి, 28 ఉద్యోగాలు పేరుతో మోసపోయిన అభ్యర్థులకు న్యాయం చేసి మోసం చేసిన ఎజెంట్ పై చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని %ణ్ఖీ×% జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు అభ్యర్థులతో కలిసి జమ్మలమడుగు లోని స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ 2024 సంవత్సరం జులై నెలలో సిసిడీఓ పోస్టుల పేరుతో సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ పేరుతో జూనియర్ కాలేజీలలో,మెడల్ స్కూల్ కాలేజీలలో ఉద్యోగం అని చెప్పి కడప కు చెందిన ఆది రవికుమార్ అనే ఎజెంట్ ఒక్కరి దగ్గరి నుండి నాలుగు లక్షల నుండి ఆరు లక్షల రూపాయల వరకు అభ్యర్థుల వద్ద డబ్బులు వసూలు చేశాడని భాదితులు తెలపడం జరిగిందని అన్నారు.జిల్లా లో సుమారు 21 మంది వరకు రవికుమార్ అనే ఎజెంట్ కు డబ్బులు చెల్లిచారన్నారు.అభ్యర్థులు జూనియర్ కాలేజీలలో చేరిన తర్వాత అధికారులు ఫేక్ ఉద్యోగాలు అని చెప్పడంతో ఉద్యోగం ఫేక్ అని తెలిసి మోసపోయామని గ్రహించి అభ్యర్థులు డబ్బులు వాపసు ఇవ్వమని ఎజెంట్ ను కోరితే డబ్బులు లేవని చెప్పి తిరిగి తనే అభ్యర్థులను బెదిరించడం జరుగుతున్నది అన్నారు.ఉద్యోగం వస్తె కష్టాలు తీరుతాయి,కుటుంబానికి అండగా వుండవచ్చు అని నమ్మి డబ్బులు కట్టిన అభ్యర్థులకు ఇది పిడుగులాంటి వార్తే నని అప్పులు చేసి కట్టిన డబ్బు తిరిగి రాదేమోనని ఆందోళన చెందుతున్నారు అన్నారు.కాలేజి ప్రిన్సిపల్స్ కు,జిల్లా అధికారులకు ఫేక్ మెయిల్ తో అభ్యర్థుల లిస్టు పంపి అధికారులను మోసం చేశాడు అని అభ్యర్థులు తెలపడం జరిగిందని అన్నారు.కేవలం జమ్మలమడుగు,కడప జిల్లా లోనే కాదని ఇతర జిల్లా లో కూడా ఇదే పరిస్థితి అని ఇప్పటికీ



జీతాలు పడకున్న అభ్యర్థులు ఉద్యోగాలకు వెళుతున్నారని అన్నారు.ఇది ఒక్క మన జిల్లా లోనే కోటి రూపాయల పైబడిన స్కాం అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కూడా అభ్యర్థులు ఇలా మోసపోయిన వాళ్ళు వున్నారని అన్నారు.జిల్లా అధికారులు,ప్రభుత్వం మోసపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డబ్బులు మోసం చేసిన రవికుమార్ పై చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేసి బాధితులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని %ణ్ఖీ×% గా కోరుతున్నాం అన్నారు.సమావేశంలో భాదిత అభ్యర్థులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ,రైతురిజిస్ట్రేషన్ చేయించుకోండి

## మండల వ్యవసాయ అధికారిని వి ప్రమీల



దొర్నిపాడు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండల పరిధిలోని రైతు సోదరులందరూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారిని,ప్రమీల అన్నారు ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రతి రైతు గుర్తింపు కార్డు అయినటువంటి ఫార్మర్ ఐడి కార్డు కలిగి ఉండాలన్నారు లేని రైతులకు ప్రభుత్వానికి సంబంధించినఅన్ని రకాల సబ్సిడీలు వర్తించమన్నారు రైతులందరూ త్వరగా ఆన్లైన్ లో రైతు రిజిస్ట్రేషన్ కొరకు ఆన్లైన్ చేయించుకోవాలని ఆమె కోరారు దొర్నిపాడు మండల పరిధిలో 4294 మంది రైతులకు సంబంధించి పి, ఎం, కిసాన్ లబ్ధి పొందుతున్నారు అన్నారు, వీరిలో ఇప్పటివరకు 3,817 మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు మిగతా రైతు లు కూడా తొందరగా చేయించు కోవాలని ఆమె కోరారు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల ఫోన్ లకు 11 అంకెల నంబర్ వస్తుందన్నారు ఈ యొక్క నంబర్ వచ్చిన రైతులకు మాత్రమే పి.ఎం కిసాన్ తో పాటు ఇతర వ్యవసాయ శాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆమె అన్నారు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి రైతు రిజిస్ట్రేషన్చేయించుకోవాలనికోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# గురురాజలో అట్టహాసంగా ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో - 2025



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు ):జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందు గల గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో – 2025 ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి రామక ృషా? రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, డైరెక్టర్ పి మౌలాలి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవిక ృష? కార్యక్రమంలో పాల్గొని భారతరత్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో ఎగ్జిబిషన్ లో సైన్స్, సోషల్ విభాగంలో 450 పైగా ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్ లో గ్రావిటీ బ్యాటరీ,చంద్రయాన్, డైజెస్టివ్ సిస్టమ్ , కిచెన్ వేస్టేజ్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్, విండ్ మిల్ ,వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రొడక్షన్ ఆఫ్ ఎలక్ట్రిక్ ఎనర్జీ ఫ్రమ్ నేచురల్ రిసోర్స్ ,సేవ్ లైఫ్ ఇన్ ఎమర్జెన్సీ,రోడ్ యాక్సిడెంట్ ప్రివెన్షన్, ఫ్లడ్స్ డిటెక్టర్, ఆటోమెటిక్ సెలైన్ లీవర్ ఇండికేటర్, ట్రైన్ క్రాసింగ్, వేస్ట్ ఎకో ఫ్రెండ్లీ న్యాచురల్ ప్రొడక్ట్స్, ట్రైన్ ప్లాటామ్ క్రాసింగ్ సిస్టం ,విమెన్ ప్రొటెక్షన్ యాక్ట్స్, యాంటి సూసైడ్ ఫ్యాన్, వాటర్ అలారమ్ ఎక్సటింగుషేర్ ఇలా వివిధ రకాల బాలమేధావులు తమ విజ్ఞాన ప్రతిభాపాటవాలతో తయారుచేసిన మోడల్స్ సమాజానికి ఎంతో దోహదపడతాయని న్యాయ నిరే?తలుగా వ్యవహరించిన అనుభవజ్ఞులైన సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సైన్స్ ప్రజ్ఞా పాటవాలు అదుతేం అని ప్రశంసించారు. గురు రాజ ఇస్రో షాటిలైట్ ఎగ్జిబిట్ మోడల్ వీక్షకులందరినీ ఆకట్టుకోవడం జరిగింది ఈ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ గురురాజ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులలో ఉన్న ప్రతిభను బయటకి తీయడానికి ఇలాంటివి చాలా ఉపయోగపడతాయని కొత్త కొత్తవి స ృష్టించాలన్న ప్రయోగం చేయాలన్న ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా చేయగలరని ఈరోజు ఇక్కడ 450 కి పైగా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులను తిలకించడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో వీరు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న విజ్ఞాన ప్రతిభా పాటవాలను వెలికి తీయాలనే సంకల్పంతో ఈ ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ సైన్స్ ఆవశ్యకతను విద్యార్థులు తెలియజేస్తున్నామన్నారు. నేషనల్ సైన్స్ ఫెయిర్ లో మా విద్యార్థులు సాధించిన విజయాలే దీనికి తార్కానమని విద్యార్థుల విజయాలను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. డాక్టర్ రామక ృషా? రెడ్డి, డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ గురు రాజా విద్యార్థుల సైన్స్ ఎక్స్పో చాలా అదుతేంగా నిర్వహించారన్నారు. విద్యార్థులు తయారుచేసిన ప్రతి ప్రదర్శనలు, సైంటిఫిక్ మెథడ్స్, ఎన్నో రకాలైన ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులు విజయాలను కొనియాడారు. భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని సమాజానికి ఉపయోగపడే కొత్త విషయాలను తయారు చేయాలని ఆకాంక్షిస్తూ విద్యార్థుల విజయాలను ప్రశంసించారు.ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రాకెట్ ప్రదర్శన గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్పో లో రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రయాన్ సూర్తితో నిర్వహించిన రాకెట్ ప్రదర్శన అతిథులను ఆకట్టుకుంది. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.



# శాస్త్ర విజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలి



బేతంచెర్ల ఫిబ్రవరి 28 పల్లె వెలుగు . ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారత దేశపు కీర్తి బావుటాను ఎగరవేసి వైజ్ఞానిక రంగంలో నోబెల్ బహుమతిని పొంది, భారతరత్నగా మనందరకి సుపరిచితుడు సర్ సివి రామన్ అని, వారు అందించిన శాస్త్ర విజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి రెడ్డి తెలిపారు. గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన అనేక విషయాలను విశ్లేషించి విద్యార్థులు సైతం వివిధ విషయాలలో ప్రజ్ఞను సాధించాలని, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించాలని కోరారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా మరియు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తు, విశేష సేవలందిస్తున్న శ్రీ మద్దిలేటి రెడ్డి గారిని పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులందరు కలిసి గౌరవ సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బ ృందం ఫర్హాత్ జహాన్, నసీమ్, మారుతీ దేవి, శివ కుమార స్వామి,వరలక్ష్మి, మురళి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతి లేని బయో మందులు విక్రయించరాదు.. ఏడి ఆంజనేయ

## 3.60 లక్షల విలువైన బయోమందులు సీజ్..



పల్లె వెలుగు వెలుగోడు: మండల కేంద్రంలో నీ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆత్మకూరు ఏడి ఆంజనేయ వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లా డుతూ..అనుమతి లేని బయో పురుగుల మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు దుకాణాలను సీజ్ చేసి, లైసెన్సులను రద్దు చేస్తామని డీలర్లను హెచ్చరించారు. రికార్డులను, స్టాక్ పాయింట్లను పరిశీలించారు. వీరబ్రహ్మేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణం నందు 29 లక్షల విలువైన 114 లీటర్ల అనుమతిలేని బయోమందుల సీ జ్ చేసి విక్రయాలను నిలిపి వేస్తూ చేశారు. అలాగే జై కిసాన్ జువారి ఎరువుల దుకాణం నందు 65 లీటర్లు రూ.63500 విలువగల అనుమతి లేని బయో మందుల విక్రయాలను నిలిపివేశారు. అనుమతించబడిన జి–2,జి–3 పొందిన బయోమందులను మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లను హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంజిత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఈవోపీఆర్డి సమావేశం



దొర్నిపాడు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు మండల కేంద్ర ్మైన దొర్నిపాడుఎం,పీ,డీవో కార్యాలయం నందు శుక్రవారం ఎం,పీ,డీ,వో సావిత్రి ఆధ్వర్యంలో ఈ,ఓ పి,ఆర్డి నాగ అనసూయ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకుగ్రామపం చాయతీలలో ప్రణాళికలు తయారు చేసుకోవడానికి తగు సలహాలుసూచనలు పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చామన్నారు, అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పునరుద్ధరించేలాగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం అయినది అన్నారు, స్వామిత్వ సర్వే పైలెట్ విలేజ్ అర్జునపురం గ్రామపంచాయతీ గ్రౌండ్ ట్రూత్ రియు గ్రౌండ్ వాల్యుయేషన్ 36 కాలమ్స్ ప్రొఫార్మాల గురించి సర్వే గురించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేశామన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు మరియు మండల రిసోర్స్ పర్సన్ దస్తగిరి బాషా తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యం.

**- అంతా అంకెల గారడి - అభూత కల్పన.**

**- దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది**

**-అధ్యక్షులు ఏఐసీసీ మెంబర్ జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు ):రాష్ట్రంలో 50% పైగా ఉన్నటువంటి బీసీలకు 23 వేల కోట్ల ఈ బడ్జెట్ బీసీల అభివృద్ధికి ఏమి ఉపయోగపడదు.నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 ఇస్తామని చెప్పి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు అని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఏఐసీసీ మెంబర్ జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు.శుక్రవారం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు రైతంగానికి నిరుద్యోగులకు సరైన బడ్జెట్ కేటాయించకపోవడం అంకెల గారడి బడ్జెట్ గా అభివరి?స్తున్నామని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఏఐసిసి మెంబర్ ఆగ్రహం వ్యక్తం చేశారు .రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల.- ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు. - సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు. - ఇతర హామీలకు ఎగనామం పెట్టారు. - ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్‌తోనే నిరూపితం అయ్యింది. - సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్. - అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే. - రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే..



రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయం. - పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే . తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. - అంటే దాదాపు రూ.3వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా ?- దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లు. బడ్జెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు. - కోటిన్నర లబ్ధిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా ?- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. - రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి.. నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదు. - నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారు. - కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారు. - రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారు. - నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదు. - నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్ లో %౦% - ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారు. - రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం మీ అవివేకానికి నిదర్శనం. - రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారు- ఈ బడ్జెట్‌లో విజన్ లేదు, విజ్ఞం లేదు, కేవలం ఇంద్రజాలమే. - మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే అని అన్నారు.

# గాడిచర్ల ఆశయాల సాధన కోసం పని చేద్దాం.



పల్లె వెలుగు వెలుగోడు: పట్టణంలోని స్థానిక గ్రంథాలయం నందు ఆంధ్రతిలక్ బిరుదాంకితుడు గాడి చర్ల హరిసర్వోత్తమరావు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం , గాడి చర్ల కమిటీ సభ్యులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ పేర్కొన్నారు . స్థానిక గ్రంథాలయ శాఖ నందు గాడిచర్ల హరిసరోత్తమ రావు 66వ వర్ధంతిని గాడిచర్ల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన నిలవెత్తు విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తూ నాయకులు నివాళులర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వందేమాతరం ఉద్యమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఉధృతం చేసిన మహనీయులు, ఊరూరా తిరుగుతూ గ్రంథాలయాలను ఏర్పాటు చేసిన ఉద్యమ పితామహుడు , వయోజన విద్యను రాత్రి బళ్ళు గా మార్చి గొప్ప అక్షర జ్ఞానం నేర్పిన మహాను భావులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు.ఆయన సేవలు స్మరించు కుంటూ వర్ధంతి ని జరుపుకోవడం అదృష్టంగా భవిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి సుమలత, మెడికల్ స్టోర్ రాము,జనసేన నాయకులు షాలుబాషా , నాగేశ్వరావు యాదవ్ , ఓసా నాయకులు సుల్తాన్ మోహిద్దీన్ , పేపర్ శివుడు , టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్, భరత్, రంగయ్య పెద్దలు,మేదావులు మొదలగు వారు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదు

**-ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

ఆత్మకూరు/నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు :ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కొళాయి త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కలుషితంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక సంఘంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో సరఫరా అయ్యే త్రాగునీటిలో నీరు కలుషితం కాలేదన్నారు. ఆత్మకూరు



పురపాలక సంఘానికి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరియు 35 బోర్ వెల్స్ ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. ప్రజలకు ఎక్కడ నుంచి నీరు సరఫరా అవుతుందో ఆయా ప్రాంతాల్లోని ప్రతిచోట పైప్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ తెలిపారు. కలుషిత నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది 24 గంటల పాటు వుండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్ లను కలెక్టర్ ఆదేశించారు. 19 ఆర్ఓ ప్లాంట్ ల సరఫరా అయ్యే నీటి నమూనాలు కూడా పరీక్షల నిమిత్తం కర్నూలు రీజినల్ ల్యాబ్ కు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు పురపాలక సంఘంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి పరిశుభ్రత మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష? చరణ్, ఆర్డిఓ నాగజ్యోతి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసీహెచ్ఎస్ డా. జఫరూళ్ళ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి అన్నితామై అంత్యక్రియలు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు పల్లె వెలుగు, ఫిబ్రవరి, 28 స్థానిక : ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు గడిచిన బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం 09:00 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశేట్టీ వెంకటలక్షుమ్మ ,సుమన్ బాబు,శ్రీరామ్,రమేష్, ప్రసన్న కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.. 82972 53484, 9182244150.

# ఘనంగా రామకృష్ణ డిగ్రీ కళాశా లో నేషనల్ సైన్స్ డే



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు ):నంద్యాల రామకృష? డిగ్రీ కళాశాల నందు శుక్రవారం నాడు డిపార్ట్మెంట్ ఆఫ్ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని సిగ్మా సైన్సు ఫెస్ట్ అను జాతీయ సైన్స్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ ఎం.వి సూర్య ప్రకాష్, కేశవ్, రామకృష? విద్యా సంస్థల చైర్మెన్ ప్రొఫెసర్ జి. రామకృషా?రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కెబీవీ సుబ్బయ్య , కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి, కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి, కన్వీనర్స్ ఎం. విజయ్ కాంత్ (డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్) జి. మోహన్ మురళీధర్ (డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ) మరియు రామకృష? కళాశాల విద్యార్థులతో పాటు, విజయవాడ ఆంధ్ర లయోలా కాలేజ్ విద్యార్థులు, ఎస్పీవై రెడ్డి నంద్యాల కళాశాల విద్యార్థులు ఈ నేషనల్ సైన్స్ డే ఫెస్ట్ లో పాల్గొని కార్యక్రమాలన్నీ ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలనతో మొదలుపెట్టి, స్వాగతం నృత్యం మరియు ప్రార్థన గీతంతో నేషనల్ సైన్స్ డే ఫెస్ట్ నీ మొదలుపెట్టారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృషా?రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన కన్వీనర్స్ విజయ్ కాంత్ మరియు మురళి గారికి నా అభినందనలు తెలిపారు. విద్యార్థులలో ఉన్న ప్రతి నైపుణ్యాన్ని బయట పెట్టడానికి ఇది ఒక వేదికగా మీ అందరికీ ఉపయోగపడుతుంది. అలాగే మనం సైన్స్ లో వస్తున్న ఎన్నో మార్పులను గమనించాలి ..రాను రాను విజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందుతూ వస్తుంది, అభివృద్ధికి తగినట్లుగానే మనం కూడా ఎన్నో మార్పులు చేయాలి, మన భారతదేశం ఒక "జ్ఞాన గని" వంటివి అని తెలిపారు. ఇక్కడ ఎందరో గొప్ప గొప్ప వ్యక్తులు ఎన్నో గొప్ప విషయాలను ఆనాటి కాలంలోనే ఇటువంటి సైన్స్ విజ్ఞానం అందుబాటులో లేని సమయంలోనే ఎన్నో పరిశోధనలు చేసి అదుతే మైన విషయాలను కనుగొన్నారు ఇటువంటివన్నీ మనం వారి చరిత్రకి సంబంధించిన పుస్తకాలు చదివితే వారి గురించి తెలుస్తుంది. మీకు ఈ సైన్స్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల మీరు ఎన్నో కొత్త విషయాలను తెలుసుకోవచ్చు, ఇక్కడికి ఈ కార్యక్రమంలోని పోటీలలో లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులు అందరికీ నా అభినందనలు గెలుపు ఓటములు అనేది తర్వాత విషయం మనం పాల్గొనడం ముఖ్యమైన విషయం దాని ద్వారా మీరు కొత్త విషయాలను తెలుసుకోవచ్చు అని విద్యార్థులలో చైతన్యం కలిగించారు. కళాశాల ప్రిన్సిపల్ కేబీవి సుబ్బయ్య గారు మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధి ఎంవి సూర్యప్రకాష్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన విద్యార్థులకి నా అభినందనలు.జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటాం. రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన నోబెల్ గ్రహీత చంద్రశేఖర వేంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించంది. భారత్ గడ్డపైనే చదువుకుని, తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్, సైన్స్ లో ఇప్పటికి కూడా ఎన్నో రకాల మార్పులు వచ్చాయి, మీరు కూడా ఆ మార్పులకు తగినట్లు గా మీ ప్రతిభను చూపించాలి అటువంటి మీ ప్రతిభను చూపించడానికి ఈ వేదిక మీకు ఒక మంచి అవకాశం గా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డిపార్ట్మెంట్ ఆఫ్ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు నా అభినందనలు, అలాగే ఇక్కడికి కళాశాల నుంచి విచ్చేసిన విద్యార్థులకు అభినందనలు మీరు మీ ప్రతిభని చూపించుకోవడానికి ఇది ఒక మంచి వేదికగా మీకు ఉపయోగపడుతుంది, సైన్స్ డే ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటాము. సైన్స్ డే ను రామన్ ఎఫెక్ట్ కి గుర్తుగా ప్రతి సంవత్సరం జరుపుకుంటాము, మన దేశంలో ఎందరో విజ్ఞానులు అప్పట్లోనే ఎన్నో గొప్ప విషయాలను కనుగొన్నారు, అటువంటిది ఇప్పుడు ఎన్నో సదుపాయాలు మనకు అందుబాటులో వచ్చాయి మన విజ్ఞానం కూడా అభివృద్ధి చెందుతూ వస్తుంది, అభివృద్ధికి తగినట్లుగానే మీరు కూడా మీ ప్రతిభను చూపించాలి ఎన్నో గొప్ప విషయాలను మీరు కూడా కనుగొనాలి, అందుకు ఈ వేదిక మీకు ఉపయోగపడుతుంది, మీ ప్రతిభను చూపించండి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన %వీ.ఎ%.సూర్య ప్రకాష్ గారు మాట్లాడుతూ ముందుగా నేషనల్ సైన్స్ డే ఫెస్ట్ నీ ఘనంగా నిర్వహించిన అందరికీ నా అభినందనలు. వివిధ కళాశాల నుంచి ఇక్కడికి విచ్చేసిన విద్యార్థులు అందరికీ నా అభినందనలు, మీరు గెలవడం లేదా ఓడిపోవడం అనేది తరువాత విషయం పాల్గొనడం అనేది చాలా ముఖ్యమైన విషయం, నీకున్న ప్రతివను చూపించడానికి మీకు ఇది ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుంది, ఎడ్యుకేషన్ సిస్టంలో లక్ష్యం అనేది చాలా ముఖ్యమైన విషయం నీ లక్ష్యం ను నువ్వు ప్రతిరోజు గుర్తు చేసుకోవాలి, నువ్వు నీ లక్ష్యాన్ని ఎంచుకున్న దాన్నిబట్టి దానికై నువ్వు చేసే కృషిని బట్టే రేపటి నీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది ,మీరు ఎన్నో కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఇది మీకు ఒక మంచి వేదిక కావాలి, మీరు ఇక్కడికి వచ్చినందుకు ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకొని వెళ్తే దానికి ఉపయోగం ఉంటుంది, అని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిధులైన ఎం వి సూర్య ప్రకాష్ గారికి మరియు కేశవ్ గారికి కళాశాల గౌరవప్రదంగా సన్మానించి కార్యక్రమాన్ని కొనసాగించారు. సైన్స్ ఫెస్ట్ కన్వీనర్ %వీ%. విజయ్ కాంత్ గారి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ కళాశాల తరుపున ధన్యవాదాలు తెలుపుతూ ఈ నేషనల్ సైన్స్ డే ఫెస్ట్ కార్యక్రమంలో పి పి టి ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, పోస్టర్ ప్రెజెంటేషన్, ఆన్ ది స్పాట్ స్కెచ్,కల్చరల్ యాక్టివిటీస్ వంటి పోటీలను నిర్వహిస్తున్నారని తెలుపుతూ పోటీలలో పాల్గొని విధ్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ప్రజలపై అదనపు భారాలు మోపుతున్న రాష్ట్ర బడ్జెట్

**-రైతు వ్యతిరేక బడ్జెట్. సిపిఐ**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు,: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యాల కేశవ్ ప్రకటించిన బడ్జెట్ పేదలపై అదనపు భారంపడే విధంగా ఉందని రైతులకు సరైన పద్ధతిలో బడ్జెట్లో కేటాయించలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయు డు తెలిపారు .రాష్ట్రంలో విద్యా, వైద్య సామాజిక రంగాలపై దృష్టి లేదని గత బడ్జెట్ కన్నా 2 శాతం మాత్రమే ఎక్కువ పెరిగే ధరల్తో పోలిస్తే ఈ బడ్జెట్ లో సామాజిక రంగాలకు న్యాయం జరగ లేదని వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడింది కౌలు రైతులకు బడ్జెట్ కేటాయింపు లేదని పోలవరం జాతీయ ప్రాజెక్ట్ దాన్ని మినాయిస్తే నిధులు వ్యవసాయ రంగానికి కేటాయింపు సరిగ్గా లేవని రాయలసీమ ఉక్కు పరిశ్రమపై చర్చ లేదని రాయలసీమ ప్రాంతానికి ఎన్నో విధాలు మేలు చేరే విధంగా సిద్దేశ్వరం అలుగునిర్మానంపై కూడా చర్చ లేకపోవడం రాయలసీమ ప్రాంతాన్ని నిర?యం చేసే విధంగా ఉందనికేంద్ర నుండి రావాల్సిన నిధులు విషయం లో నోరు మెదప పోవడం కొత్త జిల్లా లో స్వంత కలెక్టరేట్ లు అద్దె బిల్డింగ్ లో ఉన్నాయి జిల్లాలు వారీగా నిధులు కేటాయింపులు లేకపోగా కొత్త జిల్లాల జిల్లా అభివృద్ధి పై దృష్టి చూపించకపోవడం ఈ బడ్జెట్ రైతు వ్యవసాయ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని తెలిపారు.

# అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు



ప్రొద్దుటూరు పల్లె వెలుగు, ఫిబ్రవరి,28 రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా రెవెన్యూ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలు... సుబ్బిరెడ్డి కొట్టాల వీధిలోని రేషన్ షాపు నుంచి, ఎం యు డి వాహనంలో ఆపరేటర్ తరలిస్తుండగా , గాంధీ రోడ్డులోని వెంకటేశ్వర హాల్ వద్ద పట్టుకున్న రెవెన్యూ అధికారులు... రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఎన్ యు డి ఆపరేటర్ సుబ్రమణ్యం గా గుర్తించినట్లు సమాచారం... 25 పైగా రేషన్ బియ్యం బస్తాలు స్వాధీనం... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# నన్నారి సాగును చేపట్టండి

**-గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

ఆత్మకూరు. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు :నల్లమల అటవీ ప్రాంతంలోని ప్రతి చెంచు కుటుంబం నన్నారి సాగును చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని బైర్లుటీ చెంచు గూడెంలో నన్నారి నర్సరీ ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్, సర్పంచ్ గురువమ్మ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో అంతరించిపోతున్న నన్నారి సాగును ప్రతి చెంచు కుటుంబం చేపట్టాలన్నారు. ఈ



మొక్కను తీసుకురావాలంటే గిరిజనులు అడవిలో చాలా దూరం వెళ్లాల్సి ఉంటుందన్నారు. సేకరించిన మొక్కలను దళారుల ఒక కేజీ 500 రూపాయలు చొప్పున కూడా అమ్మడం జరుగుతోందన్నారు. తాను నన్నారి నర్సరీ గురించి తెలుసుకొని రావడం జరిగిందని ప్రతి ఒక్క చెంచు గిరిజన కుటుంబం ఒక ఎకరంలోనైనా నన్నారి సాగును పెంచేలాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గతంలో గిరిజన స్టోర్ ఉండేదని... అందులో అటవీ ఉత్పత్తులైన కుంకుడు, చింతపండు, ముష్టి గింజలు, ఉసిరి, కరక్కాయలు తదితరాలను అమ్ముకునే వారమని గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కలెక్టర్ కు నివేదించగా తక్షణమే గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నన్నారి నర్సరీలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించి బాగా చేశారని ఇంకా బాగా చేయాలని కలెక్టర్ ప్రోత్సహించారు. గ్రూపులు ఏర్పాటు చేసి వారిని చైతన్యవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, ప్రాజెక్టు మేనేజర్ కేజీ నాయక్, హౌసింగ్ ఏఈ, ఉపాధి ఏపీఓ, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి



## కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించండి గడువులోపు పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయాలి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ..జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (%ణ×జూజ%) సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ టమోటా, ఉల్లి, మిర్చి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ, ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.. పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై కలెక్టర్ ఆరా తీశారు..త్వరలో భూమిపూజ చేయనున్నట్లు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు.. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎక్స్టర్నల్,ఇంటర్నల్ రోడ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఆదేశించారు.. అదేవిధంగా నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు 68 శాతం అయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..నియోజక వర్గానికి ఒక %మీవీజు% పార్క్ ఏర్పాటుకు సంబంధించి భూమి గుర్తించేందుకు సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లతో పరిశ్రమల శాఖ ,ఏపీఐఐసీ జెడ్ ఎం సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ఇందుకు సంబంధించి వారంలోపు తనకు నివేదిక పంపాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద దరఖాస్తులు పెండింగ్ లేకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు.. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లతో సమావేశాలు నిర్వహించి కారణాలు ఏంటి అని చర్చించాలని సూచించారు..అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కూడా దరఖాస్తులు పెండింగ్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. %మీవీజు% సర్వే త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సర్వే లో వెనుకబడిన మండలాలకు పరిశ్రమల శాఖ అధికారులు వెళ్లి, సర్వే పూర్తి చేసేలా సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివ ృద్ధి అయ్యేందుకు వీలుగా ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పరిశ్రమల శాఖ జిఎం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్, పరిశ్రమల శాఖ అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివ ృద్ధిపై పూర్తి స్థాయి ప్రతిపాదనలు రూపొందించాలని, ప్రభుత్వానికి పంపి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..%మీవీజు% ల ఏర్పాటుపై అవగాహనా సదస్సులను నిర్వహించి, అన్ని శాఖల అధికారులను ఈ సదస్సులకు ఆహ్వానించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు.



**రూ.1.69 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం**

పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 17 క్లెయిమ్ లకు రూ.1.69 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 8 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 77,16,239/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్మెంట్ క్రింద 6 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,61,078/-, వడ్డీ రాయితీ రీయింబర్స్మెంట్ క్రింద 2 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,11,846/- లు, సేల్స్ టాక్స్ రీయింబర్స్మెంట్ క్రింద ఒక క్లెయిమ్ కి సంబంధించి రూ.86,63,428/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ క్రింద 5, ఎస్సీ క్రింద 8, ఓబీసీ క్రింద 4, మొత్తంగా 17 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, ఐలా ఛైర్మన్ రామక ృషా?రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఎర్ హెడ్ కానిస్టేబుల్ బి. గంగా ధరప్ప ను సన్మానించిన

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



**కర్నూలు పల్లె వెలుగు .** ....సుధీరకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయ మని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ సంధర్భంగా శుక్రవారం పదవి వీరమణ పొందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ బి . గంగాధరప్ప ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ క ృష? మోహన్, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ లు కేశవ రెడ్డి, తేజ మూర్తి, ఆర్ ఐ లు జావేద్ ,నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగస్తులకు మొండి బకాయిలు చెల్లించాలి

### బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పి, మాదన్న హెచ్చరిక




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28** వేల కోట్ల బకాయిల డి ఎ పి అర్ సి చెల్లింపు ఊసే లేదు జి ఎల్ ఐ మెచ్యూరిటీ క్లెయిమ్స్ కు నిధుల కేటాయింపు లేదు వీటి కోసం రెండేళ్ళ నుండి ఎదురుచూస్తున్నారు ఉద్యోగులు.పాలసీ కాలపరిమితి తీరిన తరువాత, కొందరు అనారోగ్యంతో మరికొందరు ప్రమాదవశాత్తు సర్వీసులో మరణించారు వార నామినీకి ఇవ్వక రెండేళ ృ దాటిపోయింది. ఇంతకంటే దారుణం, ఘోరం ఇంకొకటి ఉండదు దేశంలోని అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలను రెగ్యులేట్ చేసే "ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా" కూడా నోరు మూసుకొని ఉండటం ఆశ్చర్యకరం! పిఫ్ లోన్ పేమెంట్లు,ఫైనల్ పేమెంట్ల చెల్లింపుకై నిధుల కేటాయింపు లేదు. ఉద్యోగుల నెలవారి పిఎఫ్ శాలరీ డిడక్షన్ లు కూడా పాలనకు వినియోగిస్తున్నారు కాని వారి అత్యవసరాలకు నిధులు కేటాయింపులు లేవు. కూటమి ఎన్నికల హామీ 12 వ పి ఆర్ సి కమీషన్ నియామకం! మధ్యంతర భ ృతి ఐ ఆర్ ప్రకటనకై ఎదురు చూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు శరాఘాతం ఈ బడ్జెట్. 2019 జులై లో 11 వ పిఆర్సి తాలూకూ ఐ అర్ తీసుకుని ఇప్పటికే 5 సంవత్సరాల 8 నెలలు అయ్యింది. 12 వ పి ఆర్ సి అమలు చేయవలసినది 2023 జులై నుండి అయితే ఇప్పటికే ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు 20 నెలల కాలాన్ని నష్టపోయారు! పాలకులు ఎవరైనా,ఎవరు వచ్చినా ఉద్యోగులను ఆత్మీయంగా చూడటం లేదు అలాగే వారి ఆర్థిక మరియు సర్వీసు పరమైన సమస్యలను మానవతా వాదంతో ఆలోచించడం లేదు ఆశించిన ప్రతీసారి బంగపాటు ఎదురైతే ఉద్యోగ ఉపాధ్యాయులుగా మనం ప్రశ్నించడానికి,ఉద్యమించడానికి సిద్దంగా ఉండాలి రాష్ట్ర కార్యదర్శి పి ,మాదన్న తెలిపారు

# స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి సహకారం అందించాలి.

### పెద్ద ఎత్తున ఖాతాదారులను చేర్పించేలా చర్యలు చేపట్టాలి.

### -జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప- చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28 పల్లె వెలుగు** జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేసి స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివ ృద్ధికి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా సహకార అభివ ృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేసి స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివ ృద్ధికి సహకారం అందించాలని అన్నారు. రైతు సంఘాలకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించాలన్నారు. జిల్లాలో అమలవుతున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో కంప్యూటీకరణ గోదాముల నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటు తదితరాలపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లా సహకార బ్యాంకు పనితీరు సమీక్షించి ప్రస్తుత పోటీ తత్వము బ్యాంకింగ్ వ్యవస్థలో ఆధునిక విధానాలు అందిపుచ్చుకుని వ్యాపార విస్త ృతిని పెంచాలని దిశ నిర్దేశం చేశారు. ఈ సందరరేగా అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 ను పురస్కరించుకుని చేపట్టవలసిన కార్యక్రమాలకు ఉద్దేశించిన జిల్లా ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆమోదించారు. తొలుత అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకుని సందరరేగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా సహకార అధికారి జె. సురేష్ కుమార్, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వర రావు, డిపివో రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీనివాసులు రెడ్డి, డిసిసిబి సీఈవో రాజామణి, మత్స్య శాఖ, నాబార్డు డీడీఎం, మార్కుఫెడ్, మెప్మా తదితర శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రమజాన్ మాసం ఆస్వాదించండి..

### రమజాన్ ప్రాశస్త్యం ఆచరణాత్మకంగా చాటండి. ముస్లిం సమాజానికి నివేదన...

### -జమాఆతె ఇస్లామి నంద్యాల అధ్యక్షులు సమద్



**నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27పల్లె వెలుగు** పవిత్ర రమజాన్ మాసం ప్రారంభం అయిన సంధరరేగా నంద్యాల జమాఆతె ఇస్లామి హింద్ అధ్యక్షులు అబ్దుల్ సమద్ ముస్లిం ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. రమజాన్ మాసం పవిత్రతను, విశిష్టతను ప్రతి ముస్లిం హ ృదయపూర్వకంగా ఆస్వాదించాలని, తన పరిధిలో ఒదిగి రమజాన్ వసంతపు పవిత్ర జల్లులో పులికించాలని కోరారు. రమజాన్ లోని ప్రతి ఆరాధన విలువైనదని వీటి ద్వారా మనసులో దైవభీతి జనించి నప్పుడే విశ్వాసం వికసిస్తుందన్నారు. రమజాన్ లోని రోజా ద్వారా అలువడిన ఆకలి దప్పికలు ఇతరుల ఆకలి గ్రహించగలగాలి. నిరంతర సహన నిమ్రతలు, ఓపికతో పొందిన పరివర్తన శాశ్విత ఆచరణ కావాలి. సమాజపు రుగ్మతలు దూరం చేసి మంచిని పెంచే తపనలో లీనం కావాలి అని నివేదించారు. ఖుర్ఆన్ భావం గ్రహించటం, జకాత్ తదితర దానధర్మాలతో తోటి మానవుల్ని ఆదుకొని ఆర్థిక సమతుల్యానికి నాంది పలుకాలని సమద్ ముస్లిం సోదరులను అభ్యర్థించారు. కోపం, విద్వేశం, మోసం త్యజించి విశాల ద ృక్పథం ఆస్వాదించడం రమజాన్ శిక్షణ లో భాగం కావాలని తద్వారా ఉత్తమ సమాజ స్థాపనకు అంకితం కావాలని సమద్ పిలుపు నిచ్చారు. ఇఫ్తార్ విందులో కులమతాలకు అతీతంగా అందరిని భాగస్వామ్యం చేసుకొని ఐక్యత చాటిచెప్పాలని సమద్ రమజాన్ మాసాన్ని స్వాగతిస్తు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేర నియంత్రణకు గట్టి గా పని చేయాలి



### జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన . జిల్లా ఎస్పీ. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి.

**కర్నూలు పల్లె వెలుగు** నేర నియంత్రణకు ప్రతి ఒక్కరూ గట్టిగా పని చేయాలని, పెండింగ్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అన్నారు. ఈ సంధర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీరకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ గారు సమీక్షించి ఆరా తీశారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. కేసుల వివరాలను %జజుచీూ% లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గ్రేవ్ కేసులు, యు ఐ కేసులు, మర్డర్ , రోడ్డు ప్రమాదాలు , పోక్సో కేసులు , మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎదైనా విషయం పై పోలీసు అధికారులను వివరాలను అడిగినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది కూడా ప్రతి ఒక్కరూ బైక్ నడిపేటప్పుడు లైసెన్స్ లు, హెల్మెట్ లు కలిగి ఉండాలన్నారు.డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో తనిఖీలు నిర్వహించాలన్నారు.సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు.ఎప్పటికప్పుడూ పెండింగ్ కేసుల వివరాలను టెలికానారేన్స్ లో అడిగి తెలుసుకుంటామన్నారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ క ృష? మోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు జె. బాబు ప్రసాద్, కె. శ్రీనివాసాచారి, హేమలత, భాస్కర్ రావు, ట్రైనీ డీఎస్పీ ఉష శ్రీ , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రైడే -డ్రై డే కార్యక్రమం

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్.పి.శాంతికళ



**కర్నూలు పల్లె వెలుగు** .కర్నూలు నగరం రోజా 2 పట్టణ ఆరోగ్య కేంద్రం 120 సచివాలయం పరిధిలో జరుగుచున్న ఫ్రైడే - డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్.పి.శాంతికళ తనిఖీ చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రై డే కార్యక్రము లో బాగంగా ఆరోగ్య సిబ్బంది వారి పరిధిలోని వార్డులను సందర్శి%శీ%చి ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వలు లేకుండ పూర్తిగా తొలగించి దోమలు పెరుగుదలను అరికట్టే విదంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వివరాలను ఫ్రైడే - డ్రై డే యాప్ నందు క్రమంతప్పక అప్ లోడ్ చేయాలని,ఒకవేల నీటి నిల్వలు గల ప్రా%శీ%తలను గుర్తించినట్లు అయితే ఆ వివరాలను వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్ నందు అప్ లోడ్ చేసి మరియు సంబ%శీ%దిత సచివాలయ సెక్రెటరీ ద్వారా సమస్య పరిష్కారం అగునట్లు చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్టై అనే దోమవలన వచ్చునని , ఇది పగటిపూట కుట్టు నని , ఈ దోమ పాత రోళ్ళు , కూలర్లు , ఫ్రిజ్ లు , పూలకుండీలు , పాత టైర్లు , కొబ్బరి చిప్పలు మొదలైన వాటిలో నిల్వ ఉన్న నీటిలో గుడ్లు పెట్టునని తెలిపారు. కావున వారానికి ఒక సారి నీటి నిల్వలను పూర్తి తొలగించిన తరువాత నీటిని నింపుకోవడం వలన దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని తెలిపారు. జ్వర లక్షణాలు ఉన్న వారు వెంటనే సమీప పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్సలు చేయించు కోవాలని వారు తెలిపారు. తదుపరి అదే వార్డ్ లో జరుగుతున్న %చీజణ% 3.0 సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్.పి.శాంతికళ తనిఖీ చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లడుతూ ఈ సర్వే లో బాగంగా ఒక్కొక్క టీం రోజుకు 60 మందికి ఐ.డి లు జరరేట్ చేయాలని , క్యాన్సర్ , మధుమేహం , అధికరక్తపోటు , రక్తహీనత తదితర అనుమానిత కేసులను గుర్తించి వైద్యాదికారి చే నిర్ధారణ పరీక్షలు చేయించి తదుపరి చికిత్సలు అందునట్లు చూడాలని ఆదేశించారు. ఈ కార్యకమములో పట్టణ ఆరోగ్య కేంద్రం రోజా 2 వైద్యాధికారి శ్రీవాణి , డెమో శ్రీనివాసులు శెట్టి , బయాలజిస్ట్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , ఆరోగ్య కార్యకర్తలు సుజాత , శిరీషా , ఆశా కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు..

# యేసు కృపా మినిస్ట్రీ 23వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్





**నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 28 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక సాయిబాబా నగర్ నందు యేసు కృపా మినిస్ట్రీ నిర్మించి 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందరరేగా ఫౌండర్ అందనం సుధాకర్ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరయ్యారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ, యేసు క ృపా మినిస్ట్రీ నిర్మించి 23 సంవత్సరాలు పూర్తయిన శుభ సందరరేగా వారికి శు భాకాంక్షలు తెలియజేశారు ఇన్ని సంవత్సరాలుగా వారు ప్రజలకు ఏసుక్రీస్తు సువార్తను అందించడం చాలా సంతోషమైన విషయం అన్నారు . అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు .... ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవికుమార్ , ఉప్పరి సురేష్ కుమార్ , తాటికొండ బుగ్గ రాముడు , దీపక్ రెడ్డి , స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు."



# 7వ రోజుకు చేరిన పి.పి కుంట గుడిశ వాసుల రిలే నిరాహార దీక్షలు



**రెవిన్యూ అధికారులు ఇండ్ల పట్టాలపై నిర్దిష్ట హామీ ఇవ్వకపోతే 48 గంటల దీక్షకు పూనుకుంటాం.**

**సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్**

బద్వేల్ ఫిబ్రవరి 28 పల్లె వెలుగు : గోపవరం మండలం పి.పి కుంట వద్ద నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మౌలిక సౌకర్యాలు కల్పించాలని రెవిన్యూ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలువు నీడలేని పేదలు తన సంవత్సరం పైబడి ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా ఇక్కడ చిన్నపాటి గుడిసెలు రూములు వేసుకొని జీవనం సాగిస్తుంటే అలాంటివారికి గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని కనీసం ఈ ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ఏడు రోజులుగా ఒక పూట భోజనం చేయకుండా దీక్ష పూనుకుంటే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని దీక్షా శిబిరాల దగ్గరికి వచ్చి హామీ ఇవ్వకపోతే ఈ దీక్షలను ఆదివారం కార్యాలయం దగ్గరికి మార్చి 48 గంటల దీక్ష పునుకుంటామని ఆయన



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ రమణ, మండల కార్యదర్శి పెంచలయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ,శాఖా కార్యదర్శి వెంకటయ్య,సహాయ కార్యదర్శి ఓబులేసు, కమిటీ సభ్యులు గురయ్య, ఓబులమ్మ, లక్ష్మమ్మ మరియు రమాదేవి పాల్గొన్నారు.



# స్కానింగ్ సెంటర్లు ఆకస్మిక తనిఖీ

## నోడల్ అధికారిడాక్టర్.రఘు



కర్నూలు పల్లె వెలుగు వైద్యమరియు ఆరోగ్యశాఖాధికారి ఆదేశాలమేరకు జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారిడాక్టర్.రఘు కర్నూల్ నగరంలోని భగీరథి, డాక్టర్. అబ్రాహిం లింకన్ స్కానింగ్ సెంటర్,సుఖీభవ విజయ కేర్ హాస్పిటల్అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్ట్రేషన్,రెన్యువల్ కు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించినారు, అనంతరం స్కానింగ్ సెంటర్లలో మిషన్లు రిజిస్టర్ లో నమోదు, వాటి వరుస సంఖ్య, తయారీ కంపెనీ ల పేర్లను సరిపోల్చి చూశారు,వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలకు అనుగుణంగా స్కానింగ్ నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు, స్కానింగ్ సెంటర్ల తనిఖీలో భాగంగా లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని తెలిపారు,స్కానింగ్ చేసే ప్రతి గర్భిణీ యొక్క వివరాలను ఫారం ఎఫ్ లో ఇంటి పేరుతో రాయాలని ,మొదటి కాన్పు ,రెండవ కాన్పు ఆడ,మగ ,వయస్సు, రాయాలని అన్నారు. ఫారం ఎఫ్ లు ప్రతి నెల 5 వ తేదీ లోపు ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు,, పిసిపిఎన్‌డిటి యాక్ట కింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,ఇప్పటికే రిజిస్ట్రేషన్లు చేయించుకున్నవారు కాలపరిమితి లోపల రెన్యూవల్ చేయించాలని తెలిపారు ఆసుపత్రిలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమనే పోస్టర్ లను కనిపించేలా ప్రదర్శిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సంబంధిత ప్రైవేటు నర్సింగ్ హెూం యజమానులు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# ఎగుమతి సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలి

**జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**8 యూనిట్లకు రూ.1.29 కోట్ల మేర రాయితీలు మంజూరు.**



వైఎస్ఆర్ జిల్లా చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 28: పల్లె వెలుగు జిల్లాలో పారిశ్రామిక , ఉద్యాన పంటల ఉత్పత్తుల ఎగుమతుల సామర్థ్యాన్ని పెంచే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు రూం మీటింగ్ హాల్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశ్రామికవేత్తల కు సహాయ సహకారాలు అందించాలన్నారు. పరిశ్రమలకు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే వివిధ శాఖల ద్వారా సింగిల్ డెస్క్ పోర్టల్ పెండింగ్ కేసులను త్వరితగతన పూర్తి చేయాలన్నారు పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి 5 ట్రాన్స్పోర్ట్ వాహనాలకు సంబంధించి పెట్టుబడి రాయితీల కింద రూ 75.98 లక్షలు మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 2020 -23 ద్వారా 2 యూనిట్లకు సంబంధించి రీయంబర్స్మెంట్ వడ్డీ సబ్సిడీ కింద రూ 1.63 లక్షలు, రియంబర్స్మెంట్ పవర్ కాస్ట్ సబ్సిడీ కింద రూ 5.25 లక్షలకు కమిటీ ఆమోదం తెలిపింది. సేవా రంగానికి ఎస్సీ ఎస్టీ కేటగిరీకి సంబంధించి కళ్యాణమండపం పెట్టుబడి సాయం సబ్సిడీ కింద రూ 46.98 లక్షలకు కమిటీ ఆమోదం తెలిపింది. మొత్తంగా 8 యూనిట్లకు సంబంధించి రూ 1.29 కోట్ల రాయితీల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది.ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు సర్టిఫికెట్లను పరిశ్రమ శాఖకు అందజేయాలని ఆర్టీవో అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ సర్వేను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పరిశ్రమల సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించారు.జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ 193 కోట్లు పారిశ్రామిక ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి ప్రణాళికలను రూపొందించినట్లు కలెక్టర్ కు తెలిపారు. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి, కడప నగర కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,ఆర్ డి ఎ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి కిరణ్ కుమార్,లీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్దన్,డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్,డిక్కీ కోఆర్డినేటర్ శివ శంకర్, హార్టికల్చర్ డిడి సుభాషిణి,డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డిపార్ట్మెంట్ అధికారి కృష?మూర్తి, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మర్హబా ఫ్రెష్ చికెన్ మరియు ఎగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 28 పల్లె వెలుగు నంద్యాల స్థానిక పాలిటెక్ కాలేజీ పక్కన సరస్వతి నగర్ లో నూతనంగా ఇరానీ , ఇమ్రాన్ ఏర్పాటు చేసిన మర్హబా ఫ్రెష్ చికెన్ మరియు ఎగ్ సెంటర్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ... ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఖలీల్ , సైలాబ్ , అక్బర్ , శేఖర్ , సద్దాం , భాష , హుస్సేన్ , ఉప్పరి సురేష్ కుమార్ , తాటికొండ బుగ్గ రాముడు , దీపక్ రెడ్డి , స్వామి నాయక్ , జాకీర్ , రఫీ తదితరులు పాల్గొన్నారు.

# రేపు శనివారం మంత్రి సవిత పెనుకొండ నియోజకవర్గం పర్యటన



అనంతపురం చీఫ్ బ్యూరో.పల్లె వెలుగు రాష్ట్ర మంత్రి సవిత శనివారం

ఉదయం 9 :00 గంటలకు సోమందేపల్లి మండలం మాగే చెరువు పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారు అనంతరం మాగే చెరువు గ్రామంలో ఎస్సీ కాలనీ నందు 12 లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన సిసి రోడ్డు మరియు డ్రైనేజీను ప్రారంభిస్తారు. ఉదయం 12 :00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 02:00 గంటల నుండి 04:00 గంటల వరకు పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం నందు మునిమడుగు , గుట్టూరు , వెంకటగిరిపాళ్యం , దుద్దేబండ , ఎర్రమంచి , పంచాయతీలలోని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు.సాయంత్రం 06:00 గంటలకు పెనుకొండ లోని ప్రగతి గ్లోబల్ జెన్ పాఠశాల నందు వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపారు

# మైనారిటీలకు మళ్లీ మంచిరోజులొచ్చాయి

**ముస్లింల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు**

**ఇమామ్, మౌజన్లకు కూటమి ప్రభుత్వం వరం**

**ఎమ్మిగనూరు టీడీపి మైనార్టీ నాయకులు హర్షం**

**గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమన్ని గాలికివదిలేసింది**

**సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం నాయకులు**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28 ముస్లిం మైనార్టీల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు అని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇందులో భాగంగా ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల చేశారని టీడీపి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు హుసేన్ పీరా, ప్రధాన కార్యదర్శి తురేగల్ నజీర్ అహమ్మద్ లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీడీపి కార్యాలయంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞత సభ, ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని అన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు వేల మసీదుల్లో ఇమామ్ లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేలు ఇచ్చేందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని, ఇది ముస్లింల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన కేవలం ఎనిమిది నెలల కాలంలోనే ఇమామ్‌లు, మౌజన్ల ఆరు నెలల గౌరవ వేతనం రూ.45 కోట్లు విడుదల చేయడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం అమలు కానీ హామీలతో మైనార్టీలకు మోసం చేసిందని, మైనార్టీల సంక్షేమన్ని గాలికివదిలేసింది



ఆరోపించారు. మాజీ సీఎం జగన్ ముస్లింలకు మొండి చెయ్యి చూపారని విమర్శించారు. ఇమామ్ లకు, మౌజన్లకు గౌరవ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని, మైనారిటీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించకుండా మాయమాటలు చెప్పి మభ్యపెట్టి మోసం చేశారని మండిపడ్డారు. మళ్లీ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ముస్లింలకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి మైనార్టీ నాయకులు హాజీ బడేసా, షాబీర్, బందే నవాజ్, కలీముల్లా, గట్టు అల్తాఫ్, దాదా సాహెబ్, గుల్లా సలాం, సలీమ్, గౌస్, మోతి, వాహబ్, జహంగీర్ బాషా, మన్సూర్ బాషా, నాగూర్ బాషా, అబ్దుల్లా, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం



కుప్పం పల్లె వెలుగు( ఫిబ్రవరి 28) : కుప్పం నియోజకవర్గం చెక్కునత్తం పంచాయతీ అడవి ములకలపల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో రైతుల గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం జరిగింది. రైతులు అధిక సంఖ్యలో గుర్తింపు కార్డు నమోదు చేసుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడు రైతులకు అండగా ఉండి రైతులను ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కునత్తం మణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయసుధ, రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 28 పల్లె వెలుగు ఎన్నికల విధులంటే కత్తిమీద సాము లాంటిది. ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా బాధ్యతతో నిర్వర్తించవలసి ఉంటుంది. అటువంటి బాధ్యతలను సిబ్బంది నుండి ఆశించేటప్పుడు వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉంది. ఈ విషయంలో ఏలూరు జిల్లా యంత్రాంగం తమ బాధ్యతలను నూటికి నూరుపాళ్లు నెరవేర్చిందనే చెప్పాలి. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ పూర్తి అయింది. పోలింగ్ అనంతరం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల పరిధిలోని 6 జిల్లాలైన ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా, కాకినాడ జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను పోలింగ్ సిబ్బంది ఏలూరు సర్. సి. ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచేందుకు తీసుకువచ్చారు. గత రెండు రోజుల నుండి ఎన్నో వ్యప్రయాసలకోర్చి ఎన్నికల విధులు నిర్వహించి, చివరి అంకమైన బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి బ్యాచ్ తీసుకువచ్చేసరికి గురువారం రాత్రి సమయం అయింది. ఒకవైపు బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ కు తరలింపు వంటి ముఖ్యమైన ఎన్నికల విధులలో తలమునకలై ఉన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మరోవైపు బ్యాలెట్ బాక్సులు తీసుకు వచ్చిన సిబ్బంది, రిసిప్షన్ సెంటర్లో సిబ్బందికి రుచికరమైన ఆహారం అందించే విషయాన్నీ కూడా ప్రత్యేకంగా తీసుకున్నారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన ప్రదేశంలో, మంచి రుచికరంగా తయారయ్యేలా దగ్గరుండి పర్యవేక్షించారు. వండిన ఆహారాన్ని రుచి చూసి రుచికరంగా ఉందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎంతో శ్రమకోర్చి ఎన్నికల విధులలో పాల్గొన్న తమ శ్రమను గుర్తించి, తమపట్ల ప్రత్యేక శ్రద్ధతో మంచి రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి చూపిన శ్రద్ధను పోలింగ్ సిబ్బంది కొనియాడారు. కలెక్టర్ తమ సౌకర్యాలకల్పనపై చూపిన శ్రద్ధను తెలుసుకుని, తాము పడిన కష్టాన్ని మరచిపోయామని, తమపట్ల ఇంత శ్రద్ధ చూపిన కలెక్టర్ వెట్రిసెల్వి కి ఉద్యోగులు తమ కృత్షతలు తెలియజేసారు. జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్ , ఏలూరు తహసిల్దార్ శేషగిరిరావు, ప్రభృతులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్..

## ఎం.పి బస్తిపాటి నాగరాజు

కర్నూలు పల్లె వెలుగు...అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా బడ్జెట్లో కేటాయింపులు చేశారని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన తన కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను అదుతేంగా ప్రవేశపెట్టిందన్నారు.. బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధి , సంక్షేమంతో పాటు ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.. సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన తల్లికి వందనం, అన్నదాత సుఖిభవ, పించన్ల కు బడ్జెట్లో నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారు..ఇక బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉందని ఎం.పి తెలిపారు..

# పేదల నివాస గృహాలకు పట్టాలు ఇవ్వాలి...!




## బి.ఎస్.పి. అధ్యక్షులు షేక్.గౌస్ పీర్

**బద్వేల్ ఫిబ్రవరి 28 పల్లె వెలుగు :** బద్వేల్ పట్టణం సి.కొత్తపల్లి లోని సి.ఆర్.నగర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను బహుజన సమాజ్ పార్టీ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ గౌస్ పేరు సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలు ప్రభుత్వ స్థలం నందు నివాస గృహాలు నిర్మించుకుని పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సందర్భంలో ప్రభుత్వం పేదలపై కక్షకుని నివాస గృహాలను కూర్చి వేస్తామని చెప్పడం దుర్మార్గం అని కళ్ళు ఎదుట ప్రభుత్వ భూములన్ని బడా బాబుల చేతుల్లో అన్యాక్రాంతమై ఉన్నప్పటికీ చూస్తూ ఉన్నారు తప్ప అధికారులు కట్టడి చేయడం లేదని ఆయన ఆరోపించారు. పేదలు నివాసం ఉన్న చోటనే అధికారులు విచారించి నివాస పట్టాలు మంజూరు చేయాలని వీరికి ఇక్కడే పక్కా గృహాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు,8.వ రోజు రిలే నిరాహారదీక్షలు లో పి. పాలకొండయ్య, ఎల్. రమణయ్య,సి.తిరుపతి,కే. వెంకటరమణ,పి. నారాయణ,ఆర్. వెంకటస్వామి,టి. శ్రీనివాసులు, జి.గుర్రప్ప, ఏ.పెద్ద సుబ్బరాయుడు,జి. వరలక్ష్మి, పి. నాగ సుబ్బయ్య,కే .విజయమ్మ, ఎస్. రాజమ్మ,ఎం .మాభూని, ఎస్.



వెంకటలక్ష్మి,జి .ఎల్లమ్మ,ఎన్ . పీరాంబి,ఎం. రామ తులసి,కె .కల్పన,కే. లక్ష్మీదేవి,ఏ .రాజమ్మ,కే .సుభద్ర,ఏ. కొండమ్మ,ఎ. సుజాత,వై .రామ సుబ్బమ్మ,పి .వెంకటసుబ్బమ్మ,ఎం .అరుణ కుమారి,కె .నరసింహ ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి పి. బాలు, నరసయ్య. మహేష్, రవి,రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రకృతి సాగుకు ప్రోత్సహి ప్రోత్సహించి మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించాలి.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 28, పల్లె వెలుగు**

రైతులను ప్రకృతి సాగుకు ప్రోత్సహించి, వారికి మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

నేలలో జీవవైవిధ్యాన్ని పెంపొందించేందుకు 2025-26 సం.కు పకృతి సాగుకు రూపొందించిన ముందస్తు ప్రణాళికపై జిల్లా స్థాయి కన్వర్జెన్సీ వర్క్ షాప్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు వాడని ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2024-25 సంవత్సరంలో 13 వేల ఎకరాలలో పకృతి పంటల సాగు చేయగా, ఈ సంవత్సరం 50 వేల ఎకరాలను లక్ష్యంగా చేసుకొని ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రకృతి సాగు వలన పురుగు మందులు ఖర్చు బాగా తగ్గుతుందని, పండించిన పంటలకు మార్కెట్ విలువ కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రైతులను ప్రోత్సహించడంతో పాటు మార్కెటింగ్ వెసులుబాటును కూడా కల్పించినప్పుడే రైతులు పెద్ద ఎత్తున ప్రకృతి సాగుకు మళ్ళుతారన్నారు. గుర్రపు డెక్కన్ సద్వినియోగం చేసుకునేలా కంపోస్టుగా తయారుచేసి వినియోగించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం భీమవరం కలెక్టరేట్లో కూరగాయలు ఆకుకూరలు, బియ్యం, బెల్లం, పెరటి తోటలకు ఉపయోగించే రసాయనాలు, తదితరాలను ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకాలను చేపట్టడం జరిగిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 383 గ్రామపంచాయతీలలోని 76 గ్రామపంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ న్యాచురల్ ఫార్మింగ్ (ఏపీ సీఎన్ఎఫ్) పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 409 రైతు సేవా కేంద్రాలు ఉండగా 97 ఆర్ఎస్కేలు ఈ పథకం అమలు పరిధిలో ఉన్నాయన్నారు.దీని కొరకు ఎళీళీతుపవనాలకు ముందు బహుళ మొక్కల జాతుల నవదాన్య పొడి విత్తనాలను వెదజల్లి నేలలో సేంద్రీయ పదార్థం, సేంద్రీయ కార్బన్ కంటెంట్ను పెంచడానికి నవధాన్యాల కిట్లను అందజేయాలన్నారు. గ్రామ సంస్థలు స్వయం సహాయక సంఘాలతో సమావేశాలను ఏర్పాటు చేసి రసాయన అవశేషాలులేని ఆహార ధాన్యాలు మరియు కూరగాయలను పొందడానికి సహజ వ్యవసాయంపై అవగాహన కల్పించడం, అలాగే సహజ వ్యవసాయ కిచెన్ గార్డెన్ల అమలుపై అవగాహన కల్పించాలన్నారు. స్వఛరేద - స్వరా?ంధ్ర పేరిట విత్తనాలను సేకరించి స్వయం సహాయక సంఘ సభ్యుల గృహాల ఆవరణలో లేదా పైకప్పు లో సహజ వ్యవసాయ కిచెన్ గార్డెన్లను పెంచేలా చేయడంతో పాటు, మిగిలిన సహజ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేలా ప్రోత్సహించాలన్నారు. ఆసక్తి కలిగిన స్వయం సహాయక సంఘాలు వ్యవసాయ రైతులకు, సహజ వ్యవసాయ కిచెన్ గార్డెన్ ప్రాక్టీషనర్లకు



సహజ వ్యవసాయ ఇన్పుట్లు, పీఎండీఎస్ సీడ్ కిట్లు, కిచెన్ గార్డెన్ సీడ్ కిట్లను సరఫరా చేయడానికి ఎంపిఎం దుకాణాలను ఏర్పాటు చేయాలన్నారు. పిఎండిఎస్ఎన్ సీడ్ కిట్లు (నవధాన్యాలు), కిచెన్ గార్డెన్ సీడ్ కిట్ల తయారీకి ఎస్ హెచ్ జిలు లేదా గ్రామ సంస్థలు రుణాలను సేకరించి విత్తనాల కిట్ లను రైతులకు, ఎస్ హెచ్ జి మహిళలకు సహేతుకమైన లాభంతో అమ్మకాలను చేపట్టాలన్నారు. తొలుత వర్క్ షాప్ లో పాల్గొన్న రైతులు, అధికారులతో పకృతిని ప్రేమించడంతోపాటు, పర్యావరణానికి హానిలేని పకృతి వ్యవసాయాన్ని పాటిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, పిడి డిఆర్డిఏ ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఉండి కెవికె డైరెక్టర్ మల్లికార్జున రావు, పకృతి సాగు డిపిఎం నూకరాజు, డిస్టిక్ ఆర్టికల్చర్ అధికారి పి.దేవనంద కుమార్, వ్యవసాయ శాఖ ఏడీలు, ఎం ఏ ఓ లు, ఏ పీఎం లు, వీఎవోలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..



**ఆత్మకూరు ఫిబ్రవరి28 పల్లె వెలుగు** పట్టణంలోని జి పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు ఘనంగా జాతీయ సైన్స్.దినోత్సవవేడుకలను నిర్వహించారు. సైన్స్ దినోత్సవంపురస్కరించుకొని పాఠశాలలో హెడ్మాస్టర్ చాంద్ బాషా అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి సివిరామన్. చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. అనంతరం అకాడమిక్ డైరెక్టర్ మాట్లాడుతూ సివి రామన్ యొక్క జీవిత చరిత్ర ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. భారతదేశానికి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త అని 1930 డిసెంబర్లో ఆయనకు నోబెల్ బహుమతి వచ్చిందని, 1954లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారంతో సత్కరించిందన్నారు. ఆయన 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్టు కనుగొన్న సందర్భంగా పురస్కరించుకొని ఆయన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును( ఫిబ్రవరి 28) జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది అన్నారు .అందుకే బ్రిటిష్ ప్రభుత్వం 1929లో నైట్ హుడ్ బిరుదుతో సత్కరించింది అన్నారు. రామన్ ఎఫెక్ట్ అస్సామాన్యమైనదని అందులో 200 రూపాయల కూడా ధర





చేయని పరికరాలతో అదృగ్విషయ నిరూపణ జరగడం అదుతేమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులు అందరు రామన్ ను అభినందించారని వివరించారు. విద్యార్థులు కూడా ఆయనను ఆదర్శంగా తీసుకుని సైన్స్ లో అదుతేలు సృష్టించాలని కోరారు. అలాగే సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థినీ , విద్యార్థులు చేసిన పలు నమూనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ , ఉపాధ్యాయులు విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కాలర్ హై స్కూల్ నందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమము.



**నందికొట్కూరు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు** పట్టణంలోనే స్కాలర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ కాలూరి లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో సర్ సి.వి.రామన్, మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ఈవెంట్స్ కు సంబంధించిన పలు నమూనా చిత్రాలను ప్రదర్శించారు. విద్యార్థులకు దర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ చిత్ర నమూనాలను పాఠశాల డైరెక్టర్ కాలూరి శివప్రసాద్, కరస్పాండెంట్ కాలూరి లక్ష్మీ సందర్శిస్తూ పరిశీలించి వాటిలో ఉన్న ఆవశ్యకతలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ప్రతిభతో సైన్స్ నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులకు అభినందిస్తూ ప్రత్యేక బహుమతులను అందజేశారు. అనంతరం కరేస్పాండెంట్ లక్ష్మీ శివప్రసాద్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులని, భారతదేశ సర్వో ముఖ అభివృద్ధి నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎందరో మేధావులు మహనీయులు దేశానికి అందించిన సేవలను వారు విద్యార్థులకు వివరించారు. నేటి యువత విద్యార్థులు సర్ సివి రామన్ , ఏపీజే అబ్దుల్ కలాం వంటి మేధావుల యొక్క ఆలోచన విధానాన్ని ఆశయంగా మలుచుకోవాలన్నారు. విద్యార్థులు సమాజానికి దిక్సూచి లా ఎదగాలని వారు ఆకాంక్షించారు. తమ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులను అన్నిరంగల్లో రాణించేలా తీర్చిదిద్దడమే తమ ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కాలర్స్ హై స్కూల్ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ మేటీ పై విచారణ చేపట్టిన..లిఏపీడి సాంబశివరావు.



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 28 పల్లె వెలుగు:** మండల పరిధిలో గల కొండమాయ పల్లె గ్రామపంచాయతీలోని ఉపాధి సీనియర్ మేటి రామ సంజమ్మపై ఏపీడి సాంబశివరావు శుక్రవారం విచారణ చేపట్టారు. గ్రామంలోని శ్రీనగర్ పేట సీనియర్ మేటి రామ సంజమ్మపై ఉపాధి పనులకు సంబంధించి కూలీల పైన దురాషేలాడిందని జాబ్ కార్డు కావాలని అడిగితే ఇవ్వడం లేదని గ్రామస్తులు, రైతులు ఉపాధి అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రతాప్, ప్లాంటేషన్ సూపర్వైజర్ రషీద్ భాష, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ బడ్జెట్ భేష్

**- డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు**
**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి**
**- ఆళ్లగడ్డ నియోజకవర్గం**




**సిరివెళ్ల పల్లె వెలుగు** వీరారెడ్డి పల్లె,శిరివెళ్ళ (ఆళ్లగడ్డ) : ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉంది.. ఆరోగ్యశాఖకు బడ్జెట్?లో ప్రాధాన్యత ఇచ్చారు. మొత్తం బడ్జెట్?లో దాదాపు 6 శాతం ఆరోగ్యం, వైద్యవిద్యకు కేటాయించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారు. గత ప్రభుత్వ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే.. వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ బడ్జెట్?లో కేటాయింపులు చేశారని అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించారని అటు అభివృద్ధి ఇటు సంక్షేమం తో రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి దిశగా సాగిపోతుందని మొత్తానికి అన్ని రంగాల వారికి సంతృప్తినిచ్చేలా ఉంది ఈ బడ్జెట్ అని డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఉడుత రూపంలో ఉన్న హనుమాన్ దేవాలయం -ఎక్కడ ఉందో తెలుసా?



**మంత్రాలయం మార్చి 1వ తేది(మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి)** ఆంజనేయస్వామి ఎంత శక్తివంతుడో అందరికీ తెలిసిందే. ఇక ఎక్కడైనా హనుమంతుడు ఒంటి నిండా సింధూరంతో మారుతి రూపంలో దర్శనమిస్తుంటాడు కానీ ఎక్కడైనా ఉడుత రూపంలో ఉన్న హనుమంతుడిని చూశారా అయితే అలీఘర్లోని అచల్ సరోవర్ ఒడ్డున ప్రసిద్ధ హనుమాన్ ఆలయంలో హనుమంతుడు ఉడత రూపంలో ఉంటాడు. అయితే ఇక్కడ ఉడుత రూపంలో ఉన్న హుమంతుడి విగ్రహం ఉందని, గిల్హారాజ్ శ్రీ మహేంద్రనాథ్ యోగి జీ మహారాజ్ గుర్తించారు. ఈదేవాలయంలో శ్రీకృష?డి సోదరుడు బలరాముడు పూజలు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అంటే ఈదేవాలయం కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని,మహేంద్ర నాథ్ యోగి అనే మహర్షి కలలో ఆయన ఉడుత రూపంలో ఆంజనేయ స్వామిని పూజించినట్లు చరిత్ర చెబుతోంది. ఇక ఈఆలయం చాలా పొందిందట. ఎంతో మంది పర్యటకులు సైతం ఇక్కడికి వచ్చిపోతుంటారంట. స్వస్తి.

# పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కి పొగాకు రైతుల చిరు సన్మానం.



**మర్రిపాడు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు :** గత 7 సంవత్సరాలుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు పొగాకు బోర్డులో వివిధ హోదాలలో పనిచేసి బదిలీ అవుతున్న సందర్భంగా డిసి పల్లి పొగాకు బోర్డు రైతుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు మరియు పొగాకు బోర్డు సిబ్బంది ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు చేసిన మంచి పనులను కొనియాడారు. అద్దంకి శ్రీధర్ బాబు రైతులకి గత 2 సంవత్సరాల కాలంలో ఎటువంటి పెనాల్టీ లేకుండా అధికంగా పండించిన పొగాకును అమ్మించుట ద్వారా దాదాపు రైతులకు 100 కోట్లు పైగా లాభం చేకూర్చారని అలాగే పొగాకు చూరను వేలం ప్రక్రియ ద్వారా అమ్మించి, పొగాకు అమ్మకాలు రైతుల అకౌంట్లోకి 15 రోజుల నుండి 8 రోజులుకు తగ్గించి వారి అకౌంట్లోకి జమ చేసే విధంగా చర్యలు చేపట్టారు. పొగాకు రైతులకు కావలసిన ఇతర ఇన్పుట్స్ సకాలంలో అందించడం, రైతు బ్యారన్ ఇన్సూరెన్స్ 2 లక్షల నుండి 6 లక్షల వరకు, పర్సనల్ ఇన్సూరెన్స్ 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెంచడం మరియు వివిధ కార్యక్రమాలు చేపట్టారు పొగాకు బోర్డు ఆధునీకరణకై సుమారు కోటి యాభై లక్షలు రూపాయలలో డీసీ పల్లి పొగాకు బోర్డు వేలంకేంద్రమును ఆధునీకరణ చేపట్టడం జరిగిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ పొగాకు రైతులకు సేవ చేసుకునే అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉందని, రైతులు అడిగిన ప్రతి రైతు అభ్యర్థనను అన్నిటినీ పరిష్కరించి రైతులు సంతోషంగా ఉండేటట్లు పొగాకు రైతుల అభివృద్ధికి పొగాకు బోర్డు ఎల్లవేళలా కృషి చేస్తుందని గత 4 సంవత్సరములుగా పొగాకు రైతులకు మంచి ధరలు ఇప్పించడంలో పొగాకు బోర్డు తన వంతు కృషి చేసిందని పొగాకు రైతులు అందరూ గత 7 సంవత్సరాల కాలములో అన్ని విధములుగా సహాయ సహకారములు తనకు సహకరించినందుకు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం. లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి (ఆక్షన్స్) కే .వి .రామాంజ నేయులు మరియు డీసీ పల్లి వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్ , పొగాకు బోర్డు సిబ్బంది మరియు రైతు నాయకులు గాలి నరసప్పనాయుడు, ఆరికట్ల జనార్ధన్ పొగాకు రైతులు పాల్గొన్నారు.

# ఏపీ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులుగా రాగిని నరసరాజు ఏకగ్రీవ ఎన్నిక.



**నందికొట్కూరు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు** పట్టణంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ కార్యాలయం నందు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కే నాగేంద్రప్ప అధ్యక్షతన నిర్వహించారు. గతంలో పనిచేసిన ఏపీ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు కే బాలరాజు వ్యక్తిగత కారణాలవల్ల పదవి నుంచి తప్పుకోవడంతో నూతన అధ్యక్షులు మరియు కార్యవర్గ నియామకం సమావేశం ఏర్పాటు చేసినట్టు జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప తెలిపారు. నూతన ఏపీ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులుగా రాగిని నరసరాజును ఏకగ్రీవంగా ఉద్యోగులు ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షులు ప్రకటించారు. అదేవిధంగా అదేవిధంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తాలూకా కార్యవర్గంలో ఉపాధ్యక్షురాలు గా ఉన్న భువనేశ్వరి కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా నల్లబోతుల మద్దిలేటి, సంయుక్త సహాయకులుగా సిరాజ్ అహ్మద్, జాకీర్ హుస్సేన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా టి రాజశేఖర్ లను నియమించినట్లు వెల్లడిస్తూ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమావేశాన్ని ఉద్దేశించి నూతనంగా తాలూకా అధ్యక్షులుగా ఎన్నికైన నరసరాజు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకం నుంచి మరోసారి తాలుక అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక చేసినందుకు జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప కు, నియోజవర్గ తాలూకా ఉద్యోగస్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాల పరిష్కరించే ఉద్యమ పోరాటంలో భరోసా ఇచ్చారు. అనంతరం నూతన తాలూకా అధ్యక్షులుగా ఎన్నికైన రాగిని నరసరాజును జిల్లా కమిటీ సభ్యులు మరియు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు తిరుపాలయ్య, నంద్యాల సిటీ అధ్యక్షులు సత్యం, తాలూకా కోశాధికారి రాముడు, కార్యవర్గ సభ్యులు మరియు నందికొట్కూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామ రెవెన్యూ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అతిసారతోమరణించిన ఒక్కోక కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేసియో చెల్లించాలి..

## బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి... సీపీఐ



**ఆత్మకూరు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు** పట్టణంలోని నీలి తోట్ల వీధిలో అతిసారా ప్రబలి నిన్నటి రోజున ఇద్దరు మరణించడం జరిగిందని, కొందరు అనారోగ్యానికి గురై చికిత్స తీసుకోవడం జరుగుతుందని చనిపోయిన వారికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 10 లక్షల ఎక్స్రేషియో చెల్లించి అతిసారా ప్రబలడానికి కారణమైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ లు డిమాండ్ చేశారు.. శుక్రవారం నీలి తోట్ల వీధిలో వారు పర్యటించి బాధితుల ఆరోగ్య పరిస్థితిలో తెలుసుకొని అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిసారా లోపించి రెండు రోజులు గడుస్తున్న డీఎంహెచ్ఓ ఈ ప్రాంతాన్ని ఈ రోజు పరిశీలించడం చాలా బాధాకరమని బాధితులు మృతి చెందక మునుపే ముందు జాగ్రత్త హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేసి ఉంటే ఇలాంటి ప్రమాదం జరిగే అవకాశం లేదన్నారు. జిల్లా కలెక్టర్ గారు ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలన్నారు.. క్లోరినేషన్ సక్రమంగా చేయకపోవడం వల్లే నీరు కలుషితమైందని అందువల్లే అతిసారా ప్రబలిందని వారన్నారు.. సంబంధిత మున్సిపల్ ఏఈ ని బాధ్యున్ని చేసి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.. మృతిచెందిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్రేషియో ఒక కుటుంబానికి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. వాటర్ ట్యాంకుల ద్వారా శుభ్రమైన నీటిని అందించాలన్నారు. కేసులు ప్రబలకుండా హెల్త్ క్యాంపును కొనసాగించాలన్నారు.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా చెల్లించేలాగా కృషి చేయాలన్నారు.. గౌడు సెంటర్లో ఉన్న త్రాగు నీటి ట్యాంకు వల్ల రాబోయే రోజుల్లో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని తక్షణమే ఆ ట్యాంకు క్లోరినేషన్ చేయాలని లేని పక్షంలో కొత్త ట్యాంకు ద్వారా నీరు అందించాలని వారి డిమాండ్ చేశారు. సంఘటన కి బాధ్యులైన వారిని సస్పెండ్ చేసేంతవరకు సిపిఐ పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్షావలి, చాంద్ బాషా,మూర్తి జాబి తదితరులు పాల్గొన్నారు



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు- పూర్ణాహుతి

శ్రీశైలం ఫిబ్రవరి 28 పల్లె వెలుగు: మహాశివరాత్రి పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పదవరోజైన (28.02.2025) ఉదయం శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. తరువాత శ్రీ స్వామివారి యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. రుద్రహోమం, చండీహోమం జరిపించడ్డాయి. తరువాత యాగ పూరా?హుతి, వసంతోత్సవం, అవబృథం, త్రిశూలస్నానం, కార్యక్రమాలు జరిపించబడ్డాయి. పూరా?హుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధ ద్రవ్యాలు, ముత్యం, పగడం, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం జరిగిన వసంతోత్సవంలో ఆలయ అర్చకులు, వేదపండితులు వసంతాన్ని (పసుపు, సున్నం కలిపిన మంత్ర పూరిత జలం) సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు. తరువాత జరిగిన అవబృథస్నానంలో చండీశ్వరస్వామికి

ఆలయపుష్కరిణి వద్ద ఆగమశాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. చివరగా త్రిశూలస్నాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, అధ్యాపక (స్థానాచార్యులు) వేదపండితులు తదితరులు పాల్గొన్నారు



# ముచ్చట్ల క్షేత్రంలో వైభవో పేతంగా రథోత్సవం.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం.

బేతంచెర్ల ఫిబ్రవరి 28 పల్లె వెలుగు:. నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రం ముక్కోటి దేవతలు ముచ్చటించుకున్న ముచ్చట్ల పురాతన శైవ క్షేత్రంలో కొలువై ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం రథోత్సవం రోజున ఉదయం నుండే భక్తులు తరలివచ్చి కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, శివపార్వతులను దర్శించుకుని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర హర మహాదేవ శంభో శంకర స్మరణలతో కొండ కోనలు మారు మోగాయి ముచ్చట్ల దేవస్థానంలో గల



ఆర్యవైశ్యులు వారి సత్రంలో, బేతంచెర్ల మండల ఆర్య వైష్యుల సంఘం ఆధ్వర్యంలో గుండా జగన్ మోహన్ రావు అధ్యక్షతన మూడు రోజులు అన్నదాన కార్యక్రమాలు ముచ్చట్ల శ్రీ స్వామి అమ్మ వార్ల దర్శనమునకు విచ్చేసిన భక్తులకు అన్న దాన వితరణ గావించారు. అలాగే భక్తుల దాహార్థిని తీర్చేందుకు ఆర్యవైశ్యము సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండా జగన్ మోహన్ రావు, కందగడ్డల రామ్మూర్తి మరియు రాజా శ్రీ రామ్ ఆర్థిక సహాయం తో మజ్జిగ కార్యక్రమం నిర్వహించారు.

ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు జనార్ధన్, విషు? మోహన్ సుధీర్ మనోహర్ మరియు ఆర్య వైస్యులు పాల్గొన్నారు. రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ఈవో మద్దిలేటీ,వేద పండితులు నరేష్ శర్మ,చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఉత్సవ మూర్తులను రథం లో కూర్చో బెట్టి,భక్తులతో రథమును లాగి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

# నేడు మామిడి రైతులకు అవగాహన సదస్సు

కొత్తపల్లి: పల్లె వెలుగు నేడు ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల మామిడి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని హార్టికల్చర్ అధికారిణి చందన శుక్రవారం తెలిపారు. మండలంలో సుమారు 150 ఎకరాలలో రైతులు మామిడి తోటలను సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ మామిడి సాగులో పూత సమయంలో వచ్చే చీడ పీడలపై, పూత పిందె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మార్చి ఒకటవ తేదిన వ్యవసాయ శాస్త్ర వేత్తలతో రైతు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సదస్సును ఆత్మకూరు పట్టణ శివారుల్లోని కొత్తపల్లి రోడ్డునందు ఉన్న ఇటుకల బట్టీలకు ఎదురుగా ఉన్న మామిడి తోటలలో చేపడుతున్నట్లు వెల్లడించారు. రెండు మండలాల మామిడి రైతులు ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## 25 వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కొత్తపల్లి: పల్లె వెలుగు మండల పరిధిలోని గోకవరం గ్రామంలో గిరిపుత్రుల విద్యాభివృద్ధికోసం ఏర్పాటు చేసి భక్తకన్నప్ప గురుకులం 25 వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆవాస కమిటీ అధ్యక్షుడు కోట్ల ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి రఘు రాములు శుక్రవారం తెలిపారు. గోకవరం గ్రామానికి చెందిన జి.పుల్లారెడ్డి ఆప్రాంతంలోని చెంచు, గిరిజనులను విద్యావంతులను చేసేందుకు గ్రామంలో భక్తకన్నప్ప గురుకులంను నిర్మించారన్నారు. ఈ ఆవాసాన్ని దాతల సహకారంతో దీన దినాభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మార్చినెల 2 వతేది ఆదివారం రోజున 25 వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాజిక దృక్పథం కలిగినటువంటి వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను ఆశీర్వదించాలని కోరారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సహకరించండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీప్ బ్యూరో ఫిబ్రవరి 28 పల్లె వెలుగు తిరుపతి నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అందరూ కలసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శుక్రవారం తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, దుకాణాల యజమానులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా జీవనానికి హానికలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించేందుకు నగరంలోని ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగరంలో ర్యాలీలు నిర్వహిస్తామని, ప్రచారం కల్పించనున్నమని తెలిపారు. అలాగే అన్ని దుకాణాల వారు ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా గుడ్డ బ్యాగుల ఇవ్వడం, పేపర్ కవర్లు వాడడం, మాంసాహార దుకాణాల వారు టిఫిన్ బాక్సులు వినియోగించడం వంటివి చేయడం వలన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగానికి కృషి చేసినా తిరుపతి చుట్టుపక్కల నుండి ఎక్కువగా వస్తున్నాయని పలువురు తెలిపారని అన్నారు. కలెక్టర్ తో చర్చించి తిరుపతి చుట్టుపక్కల కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డి.ఈ.లు రాజు, మహేష్, మధు, రమణ, లలిత, రెవెన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, సెక్టోరల్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా దర్జీల దినోత్సవ వేడుకలు



బనగానపల్లె ఫిబ్రవరి 28 పల్లె వెలుగు: ప్రతిభ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోవెలకుంట్లలోని పేరా రామ సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం దర్జీల వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా కేక్ కట్ చేసి కేకును అందరికీ పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పేరా శ్రీధర్ రెడ్డి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం నిర్వహించిన సమావేశంలో బనగానపల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త లక్ష్మి ప్రియ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదిగి ఆర్థికంగా నిలదుక్కోవటానికి కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేరా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల కిందట నుండి రెడీమేడ్ దుస్తులు రావడంతో యువత ఎక్కువగా రెడీమేడ్ దుస్తులు వైపు మక్కువ చూపిస్తున్నారని వీటి వలన టైలర్లు ఆర్థికంగా వెనుక బడుతున్నారని అన్నారు . అనంతరం గుంజలపాడు గ్రామానికి చెందిన వీరారెడ్డి, పట్టణానికి చెందిన నాగ శేషమ్మకు కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు షేక్ జూలేన్ బి, దౌలత్ బి, రాజు, భాష, జంబులయ్య ,హరికృష?, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, నరసయ్య, మిస్కిన్ భాష, రమణ, నాగరాజు లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కాలేజీ డే ఫంక్షన్.



బేతంచెర్ల ఫిబ్రవరి 28 పల్లె వెలుగు. శుక్రవారం బేతంచెర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం శేషా రెడ్డి హై స్కూల్ ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రహిమాన్ , స్కూల్ కరెస్పాండంట్ నాగ భూషణ రెడ్డి, ఎంఈవో సోమ శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గత సంవత్సరం అప్పటి ఆర్థిక శాఖా మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి చొరవ తో బేతంచెర్ల లో నూతన పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం చేసారు.ఎఐ ఇసిఇ , ఈఈఈ , మెకానికల్ విభాగాల లో ఇప్పుడు 330 మంది విద్యార్థులు ఇందులో చదువుతున్నారు. నూతన భవనం లేనందున విద్యార్థుల సౌకర్యం కోసం శేషా రెడ్డి స్కూల్ భవనం లో తరగతులు నిర్వహించుకునే వసతి కల్పించామని స్కూల్ కరెస్పాండంట్ తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇతర విషయాల పై కూడా పట్టు సాధించాలని సూచించారు. పాలిటెక్నిక్ లో చేరడం ఒక మంచి అవకాశమని, పిన్న వయసు లోనే ఉద్యాగం సంపాదించే వెసులుబాటు ఉంటుందని %వీవశీ% తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ మొదలైన 2 సంవత్సరాల్లోనే విద్యార్థులు మంచి ప్రతిభను చూపిస్తున్నారని స్టేట్ ర్యాంక్ సాధించారని స్టాఫ్ అందరూ అంకిత భావం తో పని చేస్తున్నారని కొనియాడారు

## త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదు

### ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



ఆత్మకూరు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు. ఆత్మకూరు పట్టణంలోని 5వవార్డునీలితొట్టివీధిలో కొళాయి త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కలుషితంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూఆత్మకూరు పురపాలక సంఘం లోని 5వవార్డునీలితొట్టివీధిలో సరఫరాఅయ్యేత్రాగునీటిలో నీరు కలుషితం కాలేదన్నారు. ఆత్మకూరు పురపాలక సంఘానికి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరియు 35 బోర్ వెల్స్ ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. ప్రజలకు ఎక్కడ నుంచి నీరు సరఫరా అవుతుందో ఆయా ప్రాంతాల్లోని ప్రతిచోట పైప్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ తెలిపారు. కలుషిత నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది 24 గంటల పాటు వుండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్ లను కలెక్టర్ ఆదేశించారు. 19 ఆర్ఓ ప్లాంట్ ల సరఫరా అయ్యే నీటి నమూనాలు కూడా పరీక్షల నిమిత్తం కర్నూలు రీజినల్ ల్యాబ్ కు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు పురపాలక సంఘంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేసి పరిశుభ్రత మెరుగు పరచాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్, ఆర్డిఓ నాగజ్యోతి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసీహెచ్ఎస్ డా. జఫరూళ్ళ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు పాల్గొన్నారు,



## ఎంజేపీ గురుకులంలో జాతీయ సైన్స్ దినోత్సవం



చేవెళ్ల, మోహినాబాద్, ఫిబ్రవరి 28 పల్లె వెలుగు మొహీనాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగం నరేష్, మాట్లాడుతూ.. సివి రామన్ సేవలు దేశానికే గర్వకారణం అని సర్ సి.వి.రామన్ విజ్ఞాన శాస్త్రానికి అందించిన అమూల్యమైన సేవలు, భారతదేశానికి గర్వకారణం. ఆయన రామన్ ఎఫెక్ట్ ద్వారా శా. య పరిశోధనలో నూతన మార్గాలను సృష్టించి, భౌతిక శాస్త్రా అభివృద్ధికి, భారతదేశంలో సైన్స్ టెక్నాలజీ ప్రోత్సాహానికి ఆయన చూపిన నిబద్ధత, ఈ రంగంలో యువతకు మార్గదర్శకంగా మారిందని సివి రామన్ ఆదర్శంగా, యువత విద్యార్థులు తీసుకొని సైన్స్ ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన



బనగానపల్లె 28 పల్లె వెలుగు బనగానపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందరరేగా ఉపాధ్యాయులు బి మాధవ స్వామి ఈ బాల ఓబులమ్మ ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ప్రదర్శనలో పాఠశాల ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయి నిలు విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శన తిలకించడం జరిగింది. జాతీయ సైన్స్ డే యొక్క విశిష్టతను సైన్స్ యొక్క గొప్పతనాన్ని వివిధ ప్రదర్శనల యొక్క వివరణ మోడల్ గా ఉన్న విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. విద్యార్థులు విజ్ఞాన సము పార్జన కలిగి శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని ఉపాధ్యాయులు అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హనీఫ్, లక్ష్మణమూర్తి, సుదర్శన్, స్వర?లత ,వరలక్ష్మి ,రేణుకా దేవి , బేగం తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాలను నిరుత్సాహపరిచిన బడ్జెట్

### సన్నాల సాయిరాం రెడ్డి



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు :రాష్ట్రంలో అన్ని వర్గాలను ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుస్తాహపరిచినదని వై,ఎస్,ఆర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నాల సాయిరాం రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు .ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేకమైన అమలుసాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రభుత్వం వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కింది అని ఈ బడ్జెట్ లో సూపర్ 6 లో భాగంగా 18- 59 సం" ప్రతి మహిళలు 15.000 /- వేల రూపాయలు, ప్రతి నెల ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి 3,000/- అంతేకాకుండా బిసి, ఎస్సి, ఎస్టీ, లకు 50 సం"లు వారికి పెన్షన్, కాపు నేస్తం ప్రతి సం" 30,000 వేల కోట్లు, అంతేకాక ఆటో,టిప్పర్ డ్రైవర్లకు 15,000/- వేల ఆర్థిక సహాయం, విదేశీ విద్య, ఫీజు రిహంబర్స్ మెంట్, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణము, ఇంతే కాకుండా రైతులకు, మహిళలను, విద్యార్థులను, నిరుద్యోగులకు, ఉద్యోగస్తులను ఇలా అన్ని రంగాల వారికి సరైన కేటాయింపు లేదు అని ప్రజలు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రహించాలని పేర్కొన్నారు .

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది.

### -ఎం ఈ ఓ జి. నారాయణ సేవలు గొప్పవి



మహానంది. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది, పవిత్రమైనదని మహానంది ఎం ఈ ఓ రామసుబ్బయ్య అన్నారు. మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మహానంది మండల ఎం ఈ ఓ -2 గా భాద్యతలు చేస్తూ జి. నారాయణ శుక్రవారం పదవీ విరమణ సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఈ ఓ రామసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి జాయినింగ్, పదవి విరమణ సాధారణమైన ఆ ఉద్యోగంలో ఎంత నిబద్దత, జాగ్రత్తగా, అందరి మన్ననలు పొందడం ఉపాధ్యాయుడు నారాయనకే సాధ్యం అన్నారు. క్రమశిక్షణ గల విద్యార్థులను తయారు చేయడం, ఎం ఈ ఓ గా విధి నిర్వహణలో ఉపాధ్యాయులచే భాద్యతగా పనిచేయించడం నారాయణకే సొంతం అన్నారు. నంద్యాల ఎం ఈ ఓ శివరామప్రసాద్, ఉయ్యాలవాడ ఎం ఈ ఓ ప్రతాప్ రెడ్డి, తిమ్మాపురం హెచ్ ఎం టీ. శ్రీకాంత్, ఏపీ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, గోపవరం హెచ్ ఎం భాస్కర్, విద్యాధాన్ సోసైటీ అధ్యక్షులు, గాజులపల్లి ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, చెన్నయ్య, తదితర ఉపాధ్యాయులు, నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొని పదవీ విరమణ చేసిన జి. నారాయణ సేవలు కొనియాడి ఘనంగా సత్కరించారు.

## యాగంటిలో కనులపండువుగా రథోత్సవం

### వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం



బనగానపల్లె ఫిబ్రవరి 28 పల్లె వెలుగు బనగానపల్లె మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4 వరోజు శుక్రవారం సాయంత్రం రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో కార్యక్రమంలో ఆర్ అండ్ బీ రాష్ట్ర శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన రెడ్డి సతీమణి ముఖ్య అతిథిగా పాల్గొని తేరు లాగారు. ఆలయ ఈవో బి చంద్రుడు, ఆలయ ప్రత్యేకాధికారి పాండురంగారెడ్డి, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ రథోత్సవం కార్యక్రమంలో ఆలయ అర్చకులు రథానికి రథాంగపూజ, రథాంగహోమం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా దేవాలయ ప్రాంగణంలో విశేష అర్చనలు, హారతులు అందుకున్న స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో గాలిగోపురంమీదుగా దిగువన పెద్దకొనేరు వద్ద ఉన్న తేరు వద్దకు మేళతాళాలు, భజంత్రీల నడుమ తీసుక వచ్చి రథంపై ఉత్సవమూర్తులను అధిష్‘ంపజేసి సాత్వికబలిగా కొబ్బరికాయలను, గుమ్మడికాయలను సమర్పించారు. అనంతరం పెద్ద కోనేరు వద్ద నుంచి తేరు మండపం వరకు రథోత్సవం సాగింది. రథంపై శ్రీ ఉమామహేశ్వరస్వామి దంపతులు ఆశీనులై సాగుతుండగా... ఓం నమఃశివాయ నామస్మరణతో అశేష భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామి అమ్మవార్ల రథోత్సవం వైభవాన్ని కనులారా వీక్షించి స్వామివారి కృపకు పాత్రులయారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ దోనపాటి యాగంటి రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, ఉమామహేశ్వరస్వామి ట్రెజరర్ రామారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, కిషోర్ శర్మల, సత్యనారాయణ శర్మ, ,రాఘవేంద్ర శర్మ,బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ మంజునాథ్ రెడ్డి ,ఎస్సై లు గుగ్గిరెడ్డి పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు . రథోత్సవం ముందు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నంద్యాల వారిచే కోలన్న , శ్రీరామ వారి కోలాటం కార్యక్రమాలు అలరించాయి. పెద్ద సంఖ్యలో భక్తులు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

జూపాడుబంగ్లా ఫిబ్రవరి 28 పల్లె వెలుగు 28 జూపాడుబంగ్లా మండలంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు శనివారం ఉదయం 7 గంటల నుంచి పంపిణీ చేయాలని ఎంపీడీవో గోపికృష? తెలిపారు. మండల వ్యాప్తంగా4921 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుకు రూ:2,9,63,500 పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పది స్పెసిపించన్లు పారుమంచాల 5, తాటిపాడు 2,తంగడంచ-1,బాస్కరపురము1జూపాడుబంగ్లా1 మంజూరైనట్లు తెలిపారు.

## రెడ్డి కోళ్ల ఫారం ఆధ్వర్యంలో చికెన్ మేళా






ప్యాపిలి, ఫిబ్రవరి 28. పల్లె వెలుగు బర్డ్ ఫ్లూ వ్యాధిపై వస్తున్న వదంతులపై అవగాహన కల్పించేందుకు స్థానిక రెడ్డి కోళ్ల ఫారం ఆధ్వర్యంలో ఉచిత చికెన్ మేళా నిర్వహించారు. ఉచిత చికెన్ మేళాకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందరరేగా రెడ్డికోళ్ల ఫారం మరియు చికెన్ షాప్స్ ఓనర్స్ అసోషియేషన్ మాట్లాడుతూ బర్డ్‌ఫ్ల్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం నిర్వహించామని,అందులో భాగంగానే ప్రజలకు చికెన్ ఫ్రై, చికెన్ కర్రీ, ఉడికించిన గుడ్ల ను పంపణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్ తినడంపై వస్తున్న అపోహలను నమ్మవద్దని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు చికెన్ ని, 70 డిగ్రీల ఉషో?గ్రత వద్ద ఉడికించడం వలన చికెన్ మరియు కోడిగుడ్లను వినియోగించవచ్చని , ఎలాంటి ఇబ్బంది లేకుండా తినవచ్చునని తెలిపారు. ప్రజలకు చౌకగా దొరికే పోషక విలువలు కలిగిన ఆహారం చికెన్ మాత్రమేనని, ఎలాంటి వదంతులు అపోహాలు లేకుండా చికెన్ మరియు గుడ్లను వినియోగించాలని ప్రజలకు ఈ సందరరేగా తెలియజేశారు.





# మహానందమాయే!

**కనుల పండువగా సాగిన మహానందీశ్వరుడి రథోత్సవం**

**అశేష భక్తజనవాహిని మధ్య కదిలిన రథం**

మహానంది ఫిబ్రవరి 28 పల్లె వెలుగు :- నల్లమల పర్వత పాన్పుల అందాలు..నీలాకాశం నింగి అందాలకు తోడుగా మహానందీశ్వరుడి రథోత్సవం కనులపండువగా సాగింది. మహానంది దేవస్థానంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల సందరేగా మహానంది క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం రథోత్సవం వైభవంగా నిర్వహించారు.శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర మహాశివరాత్రి రోజు శ్రీ కామేశ్వరి దేవిని వివాహమాడిన స్వామివారు శుక్రవారం సాయంత్రం క్షేత్ర పురవీధుల్లో రథంపై ఊరేగారు.ఓం నమశ్శివాయ, శంభో.. శంకర అని భక్తులు నినాదిస్తుండగా రథోత్సవం కన్నుల పండుగగా సాగింది.ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథశాల వరకు పల్లకిలో మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు.అనంతరం రథశాల వద్ద అర్చక వేద పండితులు ప్రధాన పూజ,రథాంగ హోమము నిర్వహించారు.ఆ తర్వాత ఉత్సవమూర్తులను రథంలో ఆశీనులు చేశారు.నంద్యాల న్యాయమూర్తి రాధా రాణి,

నంద్యాల ఏఎస్పి జావలి,ఈవో శ్రీనివాసరెడ్డి, రథోత్సవ పూజలో పాల్గొన్నారు.అనంతరం స్వాతిక బలిగా కొబ్బరికాయ, గుమ్మడి కాయలు సమర్పించారు.ఆ తర్వాత భక్తులు శివనామస్మరణ చేస్తుండగా.. కళాకారులు పదర్శన కొనసాగుతుండగా రథం ముందుకు సాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పి జావలి ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, బందోబస్తు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, దేవిక,దేవస్థానం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యులు ఎన్నుకునే కార్యవర్గం కమిటీ



సిరివెళ్ల. పల్లె వెలుగు ఆర్యవైశ్య సంఘం ఆత్మ గౌరవానికి ప్రతీక అధ్యక్షులు మంచి కంటి వెంకటేశ్వర్లు సిరివెళ్ల. ఆర్య వైశ్యులు ఎన్నుకునే కార్యవర్గం కమిటీ ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి ప్రతీక వంటిదని సిరివెళ్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచి కంటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు మండల కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్ లో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు విలువలకు ఆధ్యాత్మికతకు ఆర్యవైశ్యులు మారుపేరుగా మలుస్తారని సిరివెళ్ల ఆర్యవైశ్యులు ఒక కుటుంబం లాంటి వారని అన్నారు. అధ్యక్ష ఎన్నికగాని కార్యవర్గం కమిటీ గాని ఎటువంటి మార్పు ఉండదని ఈ సందరరేగా అధ్యక్షులు మంచి కంటి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఆర్యవైశ్య సోదర సోదరీమణుల ఏకాభిప్రాయం మేరకు కమిటీలను ఎన్నుకుంటారని ఎన్నికైన అధ్యక్షులు కమిటీ సభ్యులు కార్యవర్గం వారు ఆర్యవైశ్య సోదర సోదరీమణుల అభివ ృద్ధి సంక్షేమానికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివ ృద్ధికి కట్టుబడి ఉంటారని ఈ సందరరేగా ఆయన తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన అనతి కాలంలోనే అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సోదర సోదరీ సోదరీమణుల అందరి మద్దతుతో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టామని సూచించారు.

# నంద్యాలలో మెగా చికెన్ మేళకు భారీ స్పందన



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . పల్లె వెలుగు చికెన్ అంటే ఇష్టపడని మాంసాహార ప్రియులు ఉండరు. ఆదివారం వచ్చిందంటే తమకు ఇష్టమైన చికెన్ ను తినడం కోసం ఎంతైనా ఖర్చు చేస్తుంటారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ ప్రచారాలతో తగ్గిన చికెన్ అమ్మకాలను పెంచుకునేందుకు నంద్యాల రైతుబజార్ దగ్గర మెగా చికెన్ మేళ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మార్కెట్ డైరెక్టర్ తులసిరెడ్డి , డాక్టర్ బాబన్ తదితరులు హాజరయ్యారు . స్థానిక చికెన్ దుకాణాల యజమానుల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా చికెన్, చికెన్ పకోడి, చికెన్ లాలీపాప్ , ఉడకబెట్టిన కోడిగుడ్లను అందజేశారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ చికెన్ మంచి పోషకాహారమని దీనిని తినడం సురక్షితమే అన్నారు. 70 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే ఎక్కువ వేడిలో చికెన్, గుడ్లు వండడం వలన ఒక వేళ బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నా చనిపోతుందన్నారు. ప్రజలలో ఉన్న అపోహాలను తొలగించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు అపోహాలు నమ్మవద్దని హ్యాపీగా చికెన్ తినొచ్చని తెలిపారు .. అనంతరం ప్రజలకు చికెన్ పకోడా , ఉడకపెట్టిన గుడ్లు , చికెన్ లాలీపాప్స్ లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , అడ్వకేట్ ఖలీల్ , ప్రసాద్ , బుగ్గ రాముడు , గాలి చంద్రశేఖర్ , మారుతి ప్రసాద్ మరియు చికెన్ షాపులో యజమానులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జీనియస్ గ్లోబల్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే ఫంక్షన్



**ప్రతి విద్యార్థి స్కూల్లో కి గుర్తింపు తీసుకొని రావాలి**

**తల్లిదండ్రులు మా పిల్లోడు బాగా చదవాలని స్కూల్ బాగుందని చేర్పించేస్తున్నారు**

**ఉపాధ్యాయులు విద్యార్థులకు**

**మంచి విద్యను అందించాలి**

**మండల టిడిపి నాయకులు దేశాయ్ గురు రాజ్**

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 28 కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండల కేంద్రంలో జీనియస్ గ్లోబల్ స్కూలు లో నేషనల్ సైన్స్ డే ఫంక్షన్ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి మండల నాయకులు దేశాయ్ గురురాజ్ జీనియస్ గ్లోబల్ స్కూలు కరెస్పాండంట్ గంగాధర్ ఉపాధ్యాయులు దేశాయ్ గురురాజ్ ని శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా దేశాయి గురు రాజ్ మాట్లాడుతూ విద్యార్థి దేశం గర్వించే విదంగా ఎదగాలని క్రమశిక్షణతో మెలగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ గంగాధర్ , ప్రిన్సిపాల్, స్కూలు ఉపాద్యాయులు, మాజీ సర్పంచు రామన్న గౌడ్, దేశాయి యూత్ అద్యక్షుడు సాదిక్, కలేలు శివ, డానియల్, విద్యార్థుల తల్లితండ్రులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# ఐఏఎస్ లోతేటి శివశంకర్ భారీ ఊరట




హైదరాబాద్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28 పల్లె వెలుగ ఏఎస్ శివశంకర్ కు ఎట్టకులకు ఊరట లభించింది. ఈ మేరకు క్యాట్ సంచలన నిర?యం తీసుకుంది. శివశంకర్ ను వెంటనే ఏపీకి కేటాయించాలని ఉత్తర్వులు జారీ చేసింది. 4వారాల్లోగా ఏపీ కేడర్ కు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని %ఱఊూ%కి క్యాట్ ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ క్యాడర్ విభజనలో భాగంగా తనను తెలంగాణలో రిపోర్ట్ చేయాలని %ఱఊూ% ఇచ్చిన ఉత్తర్వులను శివశంకర్ సవాలు చూస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# మున్సిపల్ కార్మికులకు ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని కూటమీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28 గత ప్రభుత్వం లో మున్సిపల్ కార్మికులు 17 రోజులపాటు సమ్మెను కొనసాగించడం జరిగిందని, ఆ సమ్మె సందరరేగా అప్పటి ప్రభుత్వం కార్మికులకు ప్రయోజనం చేకూర్చే ఒప్పందాలు చేయడం జరిగిందని, ఆ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలం చెందిందని మున్సిపల్ కార్మికులకు ఆప్కాస్ రద్దు నిర?యాన్ని తక్షణమే కూటమీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎమ్మిగనూరు పట్టణంలో %ూఌఖజ% ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో రౌండ్ సమావేశ నిర్వహించడ జరిగింది. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శి వీరేష్ తిమ్మ గురుడు, పట్టణ అధ్యక్షుడు,కార్యదర్శి నరసింహారెడ్డి,విజయేంద్ర మున్సిపల్ వర్కర్స్ కార్మికులు శివ తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో సమాన పనికి సమాన జీతం, కాంట్రాక్ట్ హౌసర్సోర్సింగ్ ఉద్యోగులు పర్మినెంట్ హామీల అమలు కోసం మున్సిపల్ కార్మికులు దీరకాలిక పోరాటాలు నిర్వహించారు. నిర్బంధాలు, అరెస్టులు, అక్రమ కేసులు ఎదుర్కొని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు. 2023 డిసెంబర్ 26 నుండి 2014 జనవరి 11వ తేదీ వరకు 17 రోజులు చారిత్రాత్మక సమ్మెను నిర్వహించడం జరిగిందని తెలిపారు. నాటి ప్రభుత్వం కార్మికులందరికీ వర్తింపచేసే విధంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు ఊసులో లేకుండా పోయాయి రిటైర్మెంట్ బెనిఫిట్లు (10 సంవత్సరాల సర్వీసు ఉంటే రూ.75 వేలు ఆ పైన ఏడాదికి రూ.2 వేలు అదనంగా), ప్రమాద బీమా రూ.5 లక్షల నుండి రూ. 7 లక్షలకు పెంపు, దహన సంస్కారాలకు రూ.15 వేల నుండి రూ.20 వేలకు పెంపు, ఇంజనీరింగ్ కార్మికుల జీతాం. పెంపు, సంక్షేమ పథకాలు, పర్మినెంట్ కార్మికులకు సరండర్ లీవ్ లు, జి.పి. ఎస్ అకౌంట్లు తదితర డిమాండ్ల పరిష్కారానికి 2024 జనవరి 24వ తేదీన నాటి ప్రభుత్వం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు సిఫార్సు వేసింది. కాగా ఆ తరువాత సాధారణ ఎన్నికలు రావడంతో ఈ ఫైళ్ల వ్యవహారం మూలన పడింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాగానే ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల ఫైళ్లన్నింటిని తిరిగి వెనక్కి పంపించింది. దీనితో తెలుగుదేశం కూటమి ప్రభుత్వంపై మున్సిపల్ కార్మికులు పెట్టుకున్న ఆశలు అడియాసలుగా అయ్యాయని మున్సిపల్ కార్మికులు ఆందోళన చెప్పడం జరుగుతుంది. కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించే అప్కాస్ రద్దుచేసి ప్రవేట్ వ్యక్తుల ఏజెన్సీలకు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని తక్షణమే ఆలోచన విధానాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దాదావలి, మల్లికార్జున గౌడ్, రాజీవ్, ఖాజా, నరసింహులు, నాగరాజు, బాషా, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో సైన్స్ వేడుకల దినోత్సవం



పల్లె వెలుగు గడివేముల గడివేముల మండలంలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం. రామేశ్వర రావు గారు పాఠశాల ఏ.వో .శ్రీ ఎం.బి. యన్. రాఘవేంద్రరావు గారి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా శ్రీ ఎం. రామేశ్వర రావు గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న సర్. సి.వి. రామన్, తన రామన్ ఎఫెక్ట్ ను కనుగొనిన సందరరేగా సైన్స్ దినోత్సవమును జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ఎనలేని గుర్తింపు తెచ్చిన ఆవిష్కరణ దానికి గుర్తుగా ఈ రోజున భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవం ప్రకటించింది. భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జిగా నిలపడంలో, ప్రపంచ స్థాయిలో అగ్రనాయకత్వ స్థితిలో చేర్చడంలో, ఇలా ఇంకా ఎన్నో సాధించాలనుకోవడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర విలువ కట్టలేనిది. జాతీయస్థాయిలో సైన్స్ సూర్తిని చాటడం, వ్యాప్తి చేయడం ఈ నేషనల్ సైన్స్ డే లక్ష్యాలు. భారతదేశ ఖ్యాతి దశ దిశలా వ్యాప్తి చెందించి 1930 సంవత్సరంలో ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతి రామనుకు లభించింది. ఫిబ్రవరి 28వ తేదీన దేశం నలుమూలల వైజ్ఞానిక సదస్సులు, చర్చా గోస్టులు, విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనశాలలు ఏర్పాటు చేసి సంబరాలు అంబరాన్ని అంటడం ప్రతి ఏడాది ఆనవాయితి.పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందరరేగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఆసక్తికర సైన్స్ అంశాలు చెప్పడం, ప్రదర్శించడం, ఆసక్తికరమైన సైన్స్ ప్రశ్నలు అడగడం, ఆలోచింపచేయడం, వక్త ృత్వ పోటీలు నిర్వహించడం, సైన్స్ మెటీరియల్ నిర్వహణ, సైన్స్ ఎక్సురిమెంట్ ప్రదర్శన కార్యక్రమములు అన్ని చాలా బాగా విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఇందులో నైపుణ్యత సాధించిన విద్యార్థులకు శ్రీ ఎం. రామేశ్వర రావు గారు మరియు పాఠశాల ఏవో ఎం.బి.ఎన్. రాఘవేంద్రరావు గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగినది. తరువాత శ్రీ ఎం. బి. ఎన్. రాఘవేంద్రరావు గారు మాట్లాడుతూ ఏ మనిషి మనసు మౌనంగా ఉంటుందో ఆ మనిషి మహాదుతాలను స ృష్టిస్తాడు. మనసును మౌనంగా ఉంచుకుంటే ఆలోచనలు ఆధీనంలో ఉంటాయి. ఆలోచనలు ఆధీనంలో ఉన్నాయంటే ఆత్మవిశ్వాసం పెరుగుతూ ఉంటుంది. ఆత్మవిశ్వాసమే అభివ ృద్ధికి పెట్టుబడి, అని విద్యార్థులకు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం ఈ కార్యక్రమం ఒక పండుగలాగా జరిగింది.

# రెడీమెడ్ దుస్తులతో ఉపాధి కోల్పోతున్నాం

**టైలర్స్ అసోసియేషన్ ఆవేదన**



కేసముద్రం, ఫిబ్రవరి 28 పల్లె వెలుగు టైలరింగ్ వ ృత్తిపై ఆధారపడి జీవిస్తున్న తమకు రెడీమేడ్ దుస్తుల రూపంలో ఉపాధి కోల్పోతున్నామని టైలర్స్ అసోసియేషన్ కేసముద్రం అధ్యక్షుడు సోమ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మునిసిపాలిటీ మార్కెట్ రోడ్ లో కేసముద్రం టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే సందరరేగా టైలర్స్ అసోసియేషన్ జెండాను సంఘం అధ్యక్షుడు సోమ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాయబారపు సురేందర్, కోశాధికారి గట్ల బిక్షపతి లతో కలసి ఎగుర వేశారు. కుట్టు మిషన్ స ృష్టికర్త విలియం హౌవేకు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ టైలర్ ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేరు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయబారపు భూమయ్య, మండల అధ్యక్షుడు రాయబారపు హరిక ృష?, ప్రధాన కార్యదర్శి అడప రాజు, కోశాధికారి వెన్ను బిక్షపతి, కేసముద్రం టౌన్ అధ్యక్షుడు రామగిరి శ్రీనివాస్, కీర్తి వీరస్వామి, కొత్తకొండ యాదగిరి, కీర్తి సారంగపాణి, ఎండీ.పాషా, రఫీ, కీర్తి సమ్మయ్య, కీర్తి కొమురయ్య, వెన్ను ఎల్లయ్య, శీలం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజు**



కేసముద్రం, ఫిబ్రవరి 28 పల్లె వెలుగు శ్రీ వివేకానంద (ఎస్వీవీ-శ్రీచైతన్య) పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఎక్స్ పో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన వర్కింగ్ మోడల్స్ సందర్శకులను ఆకర్షించాయి. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. భవిషత్తులో దేశం గర్వించ దగిన స్థాయిలో రాణించాలని విద్యార్థులను కోరారు. వేస్ట్ మేనేజ్ మెంట్ - రీసైక్లింగ్, చెత్త నుంచి ఎరువులు తయారు చేయడం, గ్లాస్, ఎలక్ట్రిసిటీని రూపొందించడం, అడవుల అంతర్థానం, 3డి హోలో గ్రామ్, కిడ్నీల పనితీరు, నీటి పారుదల ప్రాజెక్టు నమూనాలు, ఆమ్ల వర్షాలు, సౌర వ్యవస్థ తదితర అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సైన్సు ఎక్స్ పోను పరిసర ప్రాంత పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోల రాందాస్, డీన్ సుధాకర్, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, రాజేష్, రమేష్, కుమారస్వామి, నూర్జహన్, సుమన్, ప్రసన్న, శ్రావణి పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కొండ నాగన్నకు నాయకుల పరామర్శ.

**రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత.**



కేసముద్రం, ఫిబ్రవరి 28 పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లోని ధన్నసరి గ్రామానికి చెందిన కొండ నాగన్న ఇటీవల రెండు కిడ్నీలు దెబ్బతిని కంటి చూపు మందగించడంతో ఆరు నెలల నుండి పూర్తిగా అనారోగ్యానికి గురై రోజు తప్పించి రోజు డయాలసిస్ చేయించు కుంటున్న విషయం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, ఓబీసీ సెల్ అధ్యక్షులు శీలం మునీష్ గౌడ్ ల ద్వారా తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు శుక్రవారం నాగన్నను ధన్నసరిలో పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం నాగన్న ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని చరవాణిలో వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించే విధంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించి ఒకవేళ అవసరమైతే స్థానిక మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహాయ సహకారాలతోఎల్ ఓ సి ఇప్పిస్తామని, అతని కంటి లేజర్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్ తో పాటు మార్కెట్ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి, కొండ చిన్న వెంకన్న, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్, జిఎంపిఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్, నర్రా అశోక్, వేముల శ్రీనివాస్, చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య, ఇనగాల సుదీష్ రెడ్డి, పింగిలి నాగరాజు, మాలి మురళి, కొండ శ్రీను, కొండేటి దీపక్, లింగాల అరవింద్, రేసు సాయి, వేల్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్



హైదరాబాద్ నందిపత్రిక ఫిబ్రవరి 28: టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, హైదరాబాద్లోని గాంధీ భవన్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విస్త ృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తొలిసారిగా తెలంగాణకు విచ్చేసిన సందరరేగా మర్యాదపూర్వకంగా కలిసిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్..

# గంగమ్మకు చీర సారే సమర్పించిన ఎర్రగూడురు గ్రామస్థులు



పాములపాడు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు:- ఎర్రగూడురు గ్రామంలో నేషనల్ హైవేలో రోడ్డు వెడల్పు లో బోరింగ్ పోవడంతో ఎర్రగూడూరు గ్రామస్తులు బోరింగ్ హైవే లో పోవడంతో చాలా బాధాకరంగా ఉన్నది. ఇప్పుడు ప్రస్తుతం ఎండాకాలం లో మంచి నీటికి కష్టం అవుతుంది. అని,గ్రామస్థులు నేషనల్ హైవే వారికీ తాగు నీటి సమస్య ఉంది. అని చెప్పడం తో, వారు గ్రామస్థుల ద ృష్టిలో ఉంచుకొని సకాలంలో స్పందించి నూతనంగా నేషనల్ హైవే వాల్లు బోరింగ్ వేయించారు. బోరుకు మంచినీరు బాగ పడటంతో సంతోషంతో నేషనల్ హైవే వారికి క ృతజ్ఞతలు తెలుపుకుంటూ,ఎర్రగూడురు గ్రామంలోని చత్రపతి వీదిలో సుమారు 50 కుటుంబాలు గంగమ్మకు డప్పులతో చీర పట్టు వస్త్రాలు, సమర్పించి ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. తెలుగు గంగ వద్దకు ఊరేగింపుగా వెళ్లి గంగమ్మకు చీర సారి ఒడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీధిలోని ప్రజలు, ఎర్రగూడూరు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అమలు కాని ఆసరా పథకాలు (గ్యారంటీలు)...!!


## కేంద్ర నిధులకు కొమ్ముకాస్తూ కాలం వెళ్లదీస్తున్న ప్రజా ప్రభుత్వం..!! అభివృద్ధి లక్ష్యంగా కోట్లకు పరిగెత్తుతున్న ప్రజాప్రతినిధులు..!! -బంజారా నాయకుడు కిషన్ నాయక్...!!

పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ పథకాలను నిరుపేద ప్రజలకు అమలు పరుస్తామని ఎన్నికల తర్వాత దాదాపు 14 నెలలు పూర్తి కాబోతున్న (ప్రజా ప్రభుత్వం) కాంగ్రెస్లో నిరుపేదలకు అందని ఆసరా పథకాలు. ఈ సందరరేగా బంజారా నాయకుడు కిషన్ నాయక్ మాట్లాడుతూ... 2023 నవంబర్ నెలలో వనపర్తి లో పెట్టిన సభకు రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుపేదలకు అసరా పథకాలను అమలు చేస్తామని మాట ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న నేటికీ నిరుపేదలకు 4000/- రూపాయల 6000/- రూపాయలకు పింఛన్ పెంచలేదు, గృహలక్ష్మి కింద ప్రతి మహిళకు 2500/- ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం సోయి మరిచిందని వారన్నారు. నెల మొదట్లో వెయ్యాల్సిన పింఛన్లు నెల చివర గడుస్తున్న నేటికీ పింఛన్లు అందడం లేదని వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఆసరా పథకాలను వెంటనే అమలు చేసి బాధితుల ఖాతాలలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర నిధులకు కొమ్ముకాస్తూ కాంగ్రెస్ (ప్రజా ప్రభుత్వం) కాలం వెల్లదీస్తుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలు అయినటువంటి పిఎంజిఎస్వై, పీఎంకేఎస్వై, ఎంపీ ఎండిఎంఎస్, పిఎంఏవై, ఐసిడిఎస్, ఎన్ఈఎం, ఆర్ఎస్ఎస్ వై, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన, పీఎంఈజీపీ, పిఎస్ఏ మరి కొన్ని పథకాలతో ప్రతి ఏటా నిధులు మంజూరు కావడం జరుగుతుంది. అట్టి నిధులను రాష్ట్ర నిధులుగా మార్చుకున్న తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు అందజేస్తుందని మీరు చెప్పుకోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. వనపర్తి నియోజకవర్గం లో అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయించుకుని పనిచ్చారణ ఖర్చు బారన అన్న చందంగా ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారని ప్రజాధనాన్ని అభివృద్ధి పేరుతో తప్పుదోవ పట్టిస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రభుత్వాలు మారిన మారుమూల గ్రామాలలో గిరిజన బంజారా బిడ్డలను గుర్తించకపోవడం దురదృష్టకరమైన చర్యగా భావిస్తున్నామని బంజారా నాయకులు ఏ కిషన్ నాయక్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. జిల్లా అభివృద్ధిని తప్పుదోవ పట్టిస్తున్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకొని అభివృద్ధికి సహకరించాలని బంజారా నాయకుడు ఏ కిషన్ నాయక్ తెలిపారు.



## గుర్తు తెలియని శవం అస్తి పంజరం లభ్యం

### - ఎస్ఐ కేశవ



కొత్తపల్లి: పల్లె వెలుగు గుర్తుతెలియని శవం అస్తిపంజరం లభించినట్లు ఎస్సై కేశవ అన్నారు వివరాల్లోకి వెళితే శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పొలిమేరలో ఉన్న కొత్తపల్లి చెరువులో ఎండి పోయిన స్థలంలో ఒక గుర్తు తెలియని శవము ఉండి శవం పుర్రె ,రెండు కాళ్ల చేతులు ఎముకలు మాత్రమే ఉన్నాయని, శవము వద్ద లైట్ పింక్ కలర్ ఒక టవల్, చినిగిపోయిన డ్రాయర్ ,ఒక జత ఆకుపచ్చని రబ్బర్ చెప్పులు ఉన్నాయని, వీటి ఆధారంగా గుర్తు తెలియని మగ శవంగా గుర్తించినట్లు ఎస్ఐ కేశవ అన్నారు ,కొత్తపల్లి గ్రామ వీఆర్వో బాబు మియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి విచారణ చేస్తామన్నారు

## విద్యార్థులు ఉత్తమ శాస్త్రవేత్తలు ఆవ్వాలి.



బేతంచెర్ల ఫిబ్రవరి 28 పల్లె వెలుగు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని విశ్రాంత భౌతిక శాస్త్ర అధ్యాపకులు జాన్ గిడ్డి శుక్రవారం అన్నారు. బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం మద్దిలేటి స్వామి రహదారిలో ఉన్న ప్రకృతి విద్యానికేతన్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పాఠశాల కరెస్పాండెంట్ నర్ల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలుకు చెందిన విశ్రాంత భౌతిక శాస్త్ర అధ్యాపకులు జాన్ గిడ్డి హాజరయ్యారు. అనంతరం పాఠశాల వ్యవస్థాపకుడు పక్కిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు మన దేశ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని, దేశం గర్వపడే శాస్త్రవేత్తలుగా ఎదిగి, భవిష్యత్తులో దేశానికి సేవలందించాలని ఆయన కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ మంజుల, ఉపాధ్యాయులు శిరీష,లలిత,షహిన, బొట్టు మహేష్, పి ఈ టి టీచర్ దుంబాల శ్రీనాథ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభ విజయవంతనికి ఎమ్మెల్యే దిశ నిర్దేశం.



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. వనపర్తి పట్టణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి మరియు శంకుస్థాపన కార్యక్రమాలకు మార్చ్ 2 వ తేదీన ఆదివారం రోజున వనపర్తి కి వస్తున్న సందరరేగా వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో జరగబోయే బహిరంగ సభను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ప్రతి వార్డు నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లకాకుల సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాకనాటి కృష?య్య మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్ కు 33 వార్డుల అధ్యక్షులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## జిల్లా వ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





కేసముద్రం, ఫిబ్రవరి 28 పల్లె వెలుగు జిల్లా వ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ సంబంధిత యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం కేసముద్రం మండలం రంగాపురం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు త్రాగునీరు అందించుటలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వేసవి కాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందించే త్రాగునీరు సరఫరాకు ఆటంకం లేకుండా ఇప్పటికే సంబంధిత సిబ్బంది అందరికీ తగు ఆదేశాలు జారీ చేశామని, చిన్న చిన్న మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని, మున్సిపల్ పరిధి, గ్రామ పంచాయతీ పరిధిలలో మిషన్ భగీరథ, ఇతర హ్యాబిటేషన్స్ ద్వారా సరఫరా అయ్యే త్రాగునీరును నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ప్రతిరోజు గృహాలకు, హాస్టళ్లకు షెడ్యూలు ప్రకారము మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రతిరోజు సమన్వయం చేసుకుంటూ ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మారెడ్డి సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## హోరాహోరి గా ఎద్దుల బల ప్రదర్శన పోటీలు

### గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు పంపిణీ చేసి న -ఎస్సై-:



పాములపాడు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు :-పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను నందికొట్కూరు నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు మాంద్ర.సురేంద్ర నాథ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా పాములపాడు ఎస్ఐ-కే.సురేష్ బాబు మాట్లాడుతూ ఇస్కాల గ్రామ భవనాసి వాగుపైన ఉన్న నందీశ్వర దేవాలయం దగ్గర మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఈ ఎద్దుల పోటీలను పెట్టడం గర్వకారణం అన్నారు. ఈ రాష్ట్రస్థాయి వృషభ రాజుల బండలాగుడు పందాలలో గెలుపొందిన విజేతలకు ఎస్సై- కే.సురేష్ బాబు, కమిటీ పెద్దలతో కలిసి దాతల సహకారంతో మొదటి బహుమతి-నెమలి. వెంకటరమణారెడ్డి-(వేంపెంట) 40,016/-, రెండవ బహుమతి తిరుపతయ్య (వనపర్తి జిల్లా, ఆరేపల్లి)-30,016/-, మూడో బహుమతి- కే.సుబ్రహ్మణ్యం (కానాల)-20,016/-, నాల్గవ బహుమతి షేక్.మహబూబ్ బాషా (మద్దెం)-15,116/-, ఐదవ బహుమతి-సీ.ఎం.నాగశేషన్న(కోక్కే రంచ)-10,016/-, ఆరో బహుమతి ఎం.లక్ష్మీదేవి (మిట్టకందాల)-5,016/-రూపాయల ప్రకారం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుల్ జె.యాగంటి, కొత్తపల్లి మండల కన్వీనర్ నారపురెడ్డి, ఎర్రగూడూరు హరినాథ్ రెడ్డి, గ్రామ నాయకులు ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి,లింగస్వామి, అభిలాష్ రెడ్డి, తదితర నాయకులు, నందీశ్వరాలయ రైతు సంఘం, ఇస్కాల గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో భేటీ అయిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని హైదరాబాద్ లోని దిల్ కుశ అతిథి గృహంలో శుక్రవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శాలువ కప్పి సన్మానించి మీనాక్షి నటరాజన్ కు జిల్లెల చిన్నారెడ్డి స్వాగతం పలికారు. ఏఐసీసీ తరపున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా తొలిసారిగా హైదరాబాద్ విచ్చేసిన మీనాక్షి నటరాజన్ తో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత జిల్లెల చిన్నారెడ్డి అంశాలపై చర్చించారు.

## సిఎం శంకుస్థాపన చేయనున్న సమీకృత గురుకుల 500 పడకల ఆసుపత్రికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టాలి

### సమీకృత గురుకులానికి జయరాములు యాదవ్ పేరు

### 500 పడకల ఆసుపత్రికి డా.బాలకిష్టయ్య ముదిరాజ్ పేరు

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి రాచాల యుగంధర్ గౌడ్ వినతి

### సిఎంతో మాట్లాడి మాజీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని ఎమ్మెల్యే స్పష్టమైన హామీ

### ఎమ్మెల్యే స్పందనపై బీసీ నాయకుల హర్షం



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే శంకుస్థాపన చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మరియు 500 పడకల ఆసుపత్రికి దివంగత మాజీ ఎమ్మెల్యే లు మూలమాల్ల జయరాములు యాదవ్ మరియు డాక్టర్ ఎ.బాల కిష్టయ్య ముదిరాజ్ ల పేర్లు పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో మాట్లాడి వాటికి మాజీ బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సానుకూలంగా స్పందించడంతో బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు...!!!





హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 28: హైదరాబాద్: నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి లాలాపేట్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందరరేగా డిప్యూటీ మేయర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను, శ్రద్ధను అభినందించిన ఆమె, విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే, నూతన టెక్నాలజీలు, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పురోగతులను అభివృద్ధి చేసి, మన భారతదేశాన్ని మరియు ప్రపంచాన్ని వైజ్ఞానికంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉందని ఆమె ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, “ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థులకు జ్ఞానానికి ప్రేరణగా నిలుస్తాయి. ఇది వాళ్ళలో పరిశోధనాత్మక ఆలోచనలను పెంచి, భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త మార్గాలను అందిం చేందుకు ఉపయోగపడుతుంది” అని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు, మోడళు ,, మరియు అన్వేషణాత్మక పరిశోధనలు ప్రతిభావంతంగా దర్శనమిచ్చాయి. విద్యార్థుల జట్టు ఒకరికొకరు సహకరించి ప్రదర్శించిన ప్రాజెక్టులు ప్రత్యేకంగా మెచ్చుకోదగినవిగా నిలిచాయి. సంబంధిత అధికారులు, ఉపాధ్యా యులు, మరియు తల్లిదండ్రులు: డిప్యూటీ మేయర్, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు వారి సహకారం అందించాలని కోరారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ పురోగతికి బలమైన పునాది వేస్తాయని వారు అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఈ ఓ శ్రీ బాలు నాయక్, హెడ్మాస్టర్ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వన్యప్రాణుల వేట కోసం కరెంటు తీగల అమరిస్తే కఠిన చర్యలు తప్పవు

### పసర ఎస్సై. కమలాకర్ .



ములుగు జిల్లా న్యూస్ .(పల్లె వెలుగు) ఫిబ్రవరి 28 గోవిందరావుపేట మండలం లోని, దుంపలగూడెం రంగాపురం గ్రామాల్లో ఈరోజు పసర ఎస్ఐ కమలాకర్. వన్యప్రాణుల వేటగాళ్ల పాత నేరస్తులకు, గ్రామాల ప్రజలకు, కౌన్సిలింగ్ ఇచ్చారు, ఈ సందరరేగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ, పంట పొలాలను, వన్యప్రాణుల నుండి రక్షించుకోవడం కోసం కొంతమంది, చెరువులలో చేపలు పట్టడం కోసం మరియు, వన్యప్రాణులను వేటాడటం కోసం కొంతమంది, కరెంట్ తీగలు, ఉచ్చులు అమర్చుతున్నారు, ఇలా అమర్చడం వల్ల తెలియక మనుషుల ప్రాణాలు , కోల్పోతున్నారు,, వన్య ప్రాణులను వేటాడటం కోసం , ఎవరైనా కరెంట్ తీగలు అమర్చితే, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు, గ్రామాల్లో తెలియని వారు, కొత్త వ్యక్తులు, ఎవరైనా కరెంటు తీగలు, ఉచ్చులు అమర్చితే, వెంటనే పసర పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పసర ఎస్ఐ కమలాకర్ గారితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,

## సన్ రైజర్స్ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు





ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 28 పల్లె వెలుగు ములుగు జిల్లాలోని సన్ రైజర్స్ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందరరేగా పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయులైన పెట్టం రాజు సార్, ఈసం స్వామి, గడ్డం సారంగపాణి, సానీకొమ్ము సమత గార్లను ఘనంగా శాలువాతో సన్మానించారు. అలాగే విద్యార్థుల చేత సైన్స్ సెమినార్ నిర్వహించి వారికి ప్రథమ ,ద్వితీయ బహుమతులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పెట్టం రాజుగారు మాట్లాడుతూ పరిశోధనతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగుపడుతుందని, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తి పెంచడం సైన్స్ టీచర్ ప్రథమ కర్తవ్యం అని, మన జీవితంలో అన్నీ అంశాలలో సైన్స్ కు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరు జనార్ధన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రి మంజూరు


### నిర్మాణ పనులకు రూ. 11.20 కోట్లు విడుదల

### పెబ్బేరు ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి, హెల్త్ మినిస్టర్ దామోదర రాజనరసింహకు ధన్యవాదాలు

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, డిసీసీ అధ్యక్షులు రాజేంద్రనాథ్ యాదవ్ ప్రకటన

పల్లెవెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం పెబ్బేరు పట్టణానికి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నువ్వు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 85 ను శుక్రవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. పెబ్బేర్ లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం రూ. 11. 20 కోట్లు కూడా ప్రభుత్వం విడుదల చేసిందని చిన్నారెడ్డి, రాజేంద్ర నాథ్ యాదవ్ పేర్కొన్నారు. 30 పడకల ఆసువత్రి ఏర్పాటు పెబ్బేరు ప్రజల చిరకాల కోరిక అని, అది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పెబ్బేరు ప్రజల కల సాకారం అయిందని వారు తెలిపారు. పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహకి చిన్నారెడ్డి, రాజేంద్ర నాథ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 2 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెబ్బేరు 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

HM&FW Department - Establishment of new (30) bedded Community Health Centre at Pebbair, Wanaparthy district - Administrative Sanction - Orders - Issued

HEALTH, MEDICAL & FAMILY WELFARE (I) DEPARTMENT

G.O.Rt.No.85 Dated:28.02.2025.

Read:-

From Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Lr. Rc.No.605/PLG-III/2024, Dated: 12.06.2024 & 22.07.2024.

ORDER:

1. In the reference read above, Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Hyderabad submitted proposal to establish new (30) bedded Community Health Centre at Pebbair, Wanaparthy district with non recurring expenditure of Rs.11.20 crore towards civil works and equipment under the Head of Account "2210-01-110-25-36-310-312 Assistance to TVVP" for upgradation of hospital.
2. Government after examination of the matter, hereby accord administrative sanction for Rs.11.20 crore to establish a new (30) bedded Community Health Centre at Pebbair, Wanaparthy district towards non-recurring expenditure (civil works and equipment).
3. The expenditure shall be met from Head of Account "2210-01-110-25-36-310-312" Assistance to TVVP" for upgradation of hospital.
4. Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Hyderabad shall take action in the matter accordingly.
5. This order is issued with the concurrence of Finance (EBS.V) Department vide their U.O.No.2672427/160/A2/EBS.V M&H/2024, dt:21.09.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.CHRISTINA Z.CHONGTHU
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Hyderabad
The Managing Director, Telangana State Medical Services & Infrastructure Development Corporation, Hyderabad.
Copy to:
P.S. to Joint Secretary to C.M.
The District Collector, Mahabubabad district.
The Accountant General, Telangana, Hyderabad.
The District Treasury Officer, Mahabubabad district.
The Finance (EBS.V) Department.
PA to Min (HM&FW)
Ps to Secy (HM&FW)
Sf/sc

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

# సద్గురు సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి హామీ ఇచ్చిన మంత్రి సీతక్క



**- మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి**

**- ములుగు జిల్లా కేంద్రములో సంత్ సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 పల్లె వెలుగు

శుక్రవారం ములుగు జిల్లా కేంద్రములో సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ 286 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వర్యులు సీతక్క గారు ఈ సందరరేగా మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రములో సంత్ సేవా లాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేపించి త్వరలోనే పనులు ప్రారంభించడం జరిగిందని అదే కమ్యూనిటీ హాల్ ఇలా అన్ని విధులుగా అభివృద్ధి చేసుకుందాం అని మంత్రి గారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం వరాలు కురిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ 286 వ జయంతి ఉత్సవాలకు 2 కోట్లు కేటాయించడం జరిగిందని సేవాలాల్ ఎంచుకున్న భక్తి, విశ్వాసం, నమ్మకంతో వారి ఆశయాలని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పని చేయాలి రేపటి తరానికి సేవాలాల్ సేవలను అందించాలి చరిత్ర లేనిది వర్తమానం లేదు.. నేడు లేనిది రేపు లేదు చరిత్ర పునాదుల మీదే మన జాతి నిర్మితమవుతుంది సేవాలాల్ ఇచ్చిన శాంతి బోధనలు, సమానత్వం, అహింస సూర్తితో ముందుకు నడవాలి ఆయన చూపిన సమాజ శాంతి కోసం బంజారాలు పనిచేయాలిబంజారాలను సంచార జీవితము నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు సేవాలాల్

బంజారాల స్థిర నివాసం కోసం తండాలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సేవలాల్ అని ఆ మహనీయుడి ఆశయాలను భవిష్య తరాలకు అందించడమే ఆయనకిచ్చే నివాళి పశ్చాత్య సంస్కృతి వెంటపడకుండా.. మనం మూలాలు మరవద్దు

ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి మూలాలు వేష భాషలను



మర్చిపోవద్దు మూలాలు పోతే అస్తిత్వం దెబ్బతింటుంది అప్పుడు హక్కుల గురించి మాట్లాడే అవకాశం ఉండదు

మన జాతి గురించి మనం సగర్వంగా చెప్పుకోవాలి ఆస్తులు హోదాలు కాదు..ఫ్రెండ్లీగా, ఎంత శాంతితో, ఎంత సోదర భవంతో బతుకుతున్నాం అన్నదే ముఖ్యంఐటీడీఏలు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ గత సంవత్సరం గతంలో సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టాయని.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 17వేల కోట్ల ను ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించింది అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్ స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్ ఐపీఎస్







పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి, ఫిబ్రవరి-28: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి నెల 2న వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో హెలిప్యాడ్, బహిరంగ సభ, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో బాలుర పాఠశాల వివిధ కార్యాలయాలను మార్చి నెల 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు మరియు పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలాకు వస్తున్న ద ృష్ట్యా వనపర్తి కేంద్రంలో హెలిప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్, ఏర్పాట్లను శుక్రవారం రోజు ఉదయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎం, పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు. వి ఐ పి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. బహిరంగ సభకు దూరంగా ప్రజా ప్రతినిధులు, అధికారులకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభత్వ శాఖలు పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, బిసిఆర్బి డిఎస్పీ, ఉపమామహేశ్వరరావు, వనపర్తి సీఐ, క్రిష?, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, గోపాల్ పేట్ ఎస్సై, నరేష్, చిన్నంబావి ఎస్సై, జగన్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



# మహిళా జర్నలిస్ట్ కు రు.14వేల ఆర్థిక సహాయం

**తోటి విలేకరుల... చేయూత**

**ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత**

కాప్రా,పల్లె వెలుగు ఫిబ్రవరి 28: సహచర మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్త్రారి ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందారు. తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మ ృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.శుక్రవారం మ ృతుని కుటుంబ సభ్యులు మమత ను మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు.మ ృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులలో ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆర్థిక సహాయం అందజేతలో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజరాణి,బెల్దే అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి, వెంకట్, రామచంద్ర



మూర్తి,గంగి క ృష?,ముత్యం ముకేశ్ గౌడ్,జి.శ్రీనివాస్ రావు, గుమ్మడి హరిప్రసాద్,నిరంత్ గౌడ్,కిర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు.




కేసముద్రం, ఫిబ్రవరి 28 పల్లె వెలుగు ): జాతీయ సైన్స్ దినోత్సవం సందరరేగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్, ఉపన్యాస పోటీలు, సైన్స్ మేళాను నిర్వహించారు. పెనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ భారతదేశ ప్రముఖ శాస్త్రవేత్త నోబెల్ అవార్డు గ్రహీత సర్ సివి రామన్ తన పరిశోధన పత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాలకు చెందిన ఇన్నోవేటివ్ టీచింగ్ అవార్డు గ్రహీత, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ వి గురునాథరావు విద్యార్థులచే సైన్సు వస్తువులు చేయించి ప్రదర్శనలు ఏర్పాటు చేయించారు. అలాగే తన రూపొందించి జాతీయ స్థాయిలో ప్రదర్శించిన బ్లూటూత్ ఆధారిత ఫ్లోర్ క్లీనర్ ను ఉపయోగించి విద్యార్థులకు న్యూటన్, శక్తి నిత్యత్వ నియమాలు, ఘర్షణ తదితర అంశాలను వివరించారు. కల్వల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ సైన్స్ తోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని, శాస్త్రవేత్తలు ఎంతో శ్రమించి ఎన్నో ఆవిష్కరణలు చేయడం వల్లనే మానవుడు సుఖమయ జీవనాన్ని కొనసాగిస్తున్నాడని, విద్యార్థులు శాస్త్రీయ ద ృక్పథాన్ని కలిగి ఉండాలని, నిరూపణ లేని వాటిని గుడ్డిగా నమ్మవద్దని, మూఢనమ్మకాలను




నిర్మూలించాలని కోరారు. అనంతరం పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి బ్యాచ్ వీరంగం

గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. చిన్న విషయం వద్ద మొదలైన వాదన ఘర్షణకు దారి తీసింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వాదులాట ఆ తర్వాత కొట్లాట, చివరకు ముగ్గురిని క్వారీ గుంతలోకి నెట్టేసేదాకా వచ్చింది. ఈఘటన ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ సమీపంలో ఉన్న సత్తెమ్మతల్లి గుడి వద్ద శుక్రవారం జరిగింది. గంజాయి మత్తులో ఉన్న పది మంది కొట్టుకొని ఇద్దరు యువకులను, ఒక యువతిని గుడి వెనుక ఉన్న పాడుబడిన రాతి క్వారీ గుంతలోకి నెట్టేశారు. 50 నుంచి 70 అడుగుల లోతులో ఉన్న గుంతలో పడిన ఆ ముగ్గురూ హాహాకారాలు చేస్తుండటంతో సమీపంలో ఉన్న గ ృహాల వారు తాళ్లు, చీరెల సాయంతో వారిని బ యటకు తీశారు. బయట పడిన వ్యక్తులపై గంజాయి మత్తులో ఉన్న వారు మళ్లీ దాడి చేశారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని బాధితులను ఆస్పత్రికి చికిత్స నిమిత్తం పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎన్టీటీపీఎసలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో కార్మికులు వస్తున్నారు. వారం తా కొత్తగేటు ప్రాంతంలో అద్దెకు ఉంటున్నారు. కొత్తగేటు సమీపంలో గంజాయి విపరీతంగా లభిస్తుండటంతో చాలా మంది కా ర్మికులు దానికి బానిసలయ్యారు. మత్తులో అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. దీంతో సమీపంలో ఉంటున్న కుటుంబాల వారు భయాందోళన చెందుతున్నారు.

## మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి కార్యశాల

మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 28:



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరిలో పరిశోధన పద్ధతులపై రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించబడింది ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎకనామిక్స్ మరియు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబడింది. రీసోర్సు పర్సన్స్ గా డా. ఏ చంద్రయ్య పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సహాయ ఆచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్ మరియు డాక్టర్ ఎస్ రమేష్ ఎకనామిక్స్ సహాయ ఆచార్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం వారు పాల్గొన్నారని డాక్టర్ డా ఎడ్ల ప్రదీప్ అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు తెలియజేశారు. పై కార్యక్రమంలో డాటా సేకరణ మరియు విశ్లేషణల గురించి వివరించారని డాక్టర్ డాక్టర్ వెంకట రెడ్డి తెలియజేసారు. అలాగే మ్యాథమెటిక్స్ విభాగంలో డాక్టర్ సిహెచ్ వెంకట్ గౌడ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మ్యాథ్స్ , బిఎస్సి విద్యార్థులకు అర్థమెటిక్ మరియు మెంటల్ ఎబిలిటీ అన్న అంశం పైన విస్త ృత ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సరిత మ్యాథమెటిక్స్ అధ్యాపకురాలు నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందరరేగా కళాశాలలో సైన్స్ విభాగం వారు సమాజాభివ ృద్ధిలో సైన్స్ పాత్ర గురించి విధ్యార్థులకు వివరించారు. నేడు కళాశాలలో అనేక కార్యక్రమాల పరంపర కొనసాగిందని, ఈ కార్యక్రమాల వలన విద్యార్థులలో విస్త ృతంగా అవగాహన శక్తి, ఆలోచనా శక్తి పెరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు తెలియజేసారు. ఈ కార్యక్రమాలలో వైస్ ప్రిన్సిపాల్ డా అడవిరాజు ఐక్యూఎసి కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ కుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్ గుణాకర్, డా యాదగిరి, డా హరిత, డా లలిత, డా స్వాతి, పి. శైలజ, డా అహల్య ఇతర అధ్యాపక బ ృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో బెల్ట్ టెస్ట్ నిర్వహణ

**విద్యార్థులకు బెల్ట్ ప్రదానం చేసిన కొత్తకోట ఎస్సై ఆనంద్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సీనియర్ మాస్టర్లు**

పల్లెవెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి




వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోఘనంగా తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కొత్తకోట టౌన్ ఎస్సై ఆనంద్ హాజర య్యారు. ఎస్సై మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న సమాజంలో స్త్రీలకు ఆత్మ రక్షణ చాలా ముఖ్యమనిఅన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాలించాలి అలాగే తైక్వాండో కరాటే ఒలంపిక్స్ లో ఒక గేమ్ భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో మెరిట్ ప్రకారం విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది. దేశ రక్షణ కొరకు ఆర్మీ జవాన్లు ఎంత ముఖ్యమో మార్షల్ ఆర్ట్స్ కరాటే విద్యార్థులు అంతే ముఖ్యం.అవసరం వస్తే దేశానికి సేవ చేయడానికి ముందుండాలని అన్నారు. సినియర్ కోచ్ పెంటన్న యాదవ్ మాట్లాడుతూ... విద్యార్థులకు తల్లిదండ్రులు సరైన మార్గం లో పెట్టాలి లేదంటే ప్రస్తుతం ఉన్నా సమాజంలో విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండాతైక్వాండో, యోగ వంటి వాటిని అలవరుచుకోవాలి అని అన్నారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తున్న మాస్టర్ పరశురాముకు అభినందనలు తెలి పారు. అదేవిధంగా పిల్లలకు క్రమశిక్షణ నేర్పడంలో పాఠశాల ఉపాధ్యాయులు అమోఘమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సినియర్ కరాటే మాస్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ములుగు బాలాజీ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు

ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 28 పల్లె వెలుగు ములుగు జిల్లాలోని బాలాజీ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందరరేగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కే. రజినీకాంత్ గారి ఆధ్వర్యంలో పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయురా లైన సుక ృత మేడం. అనూష మేడం. శిరీష మేడం. మరియు ఉపాధ్యాయులు పూరి?ందర్ . సురేష్ . రతన్ సింగ్ . రాకేష్ శర్మ. వీరి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత సైన్స్ సెమినార్ నిర్వహించి వారికి ప్రథమ ,ద్వితీయ బహుమతులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కే. రజనీకాంత్ గారు మాట్లాడుతూ పరిశోధనతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగుపడుతుందని, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తి పెంచడం సైన్స్ టీచర్ ప్రథమ కర్తవ్యం అని, మన జీవితంలో అన్నీ అంశాలలో సైన్స్ కు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట లో నవీన శాస్త్రవేత్తలతో అత్యంత ఘనంగా ఎక్స్ నిర్వహించిన నేషనల్ సైన్స్ దినోత్సవ కార్యక్రమం..

ములుగు జిల్లా న్యూస్ .(పల్లె వెలుగు) ఫిబ్రవరి 28 పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట. లో అత్యంత వైభవోపేతంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు బాలాజీ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా ఏపిపిసి చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రం సుమతి గారు ప్రాజెక్టుల ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం సివి రామన్ ఫోటోకు పూలమాల తో నివాళులు అర్పించి ప్రారంభించడం జరిగింది. భౌతిక రసాయన జీవ శాస్త్రాలకు సంబంధించిన ప్రయోగమేళ,ప్రాజెక్టుల మేళ అందరిని బాగా ఆకట్టుకోవడం జరిగింది. అదేవిధంగా అందరిని ఆకర్షితులను చేసే గొప్ప కార్యక్రమమైన 17 మంది నవీన శాస్త్రవేత్తలు ( సి.వి.రామన్, హొమీ జహంగీర్ బాబా, ప్రఫుల్ల చంద్రరాయి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, జెసి బోస్ మేఘనాథ్ సహా, శ్రీనివాస రామానుజన్, సత్యేంద్రనాథ్ బోస్, శాంతి స్వరూప భట్నాగర్, ఏపీజే అబ్దుల్ కలాం, విక్రమ్ సారాభాయి, ఎల్లాప్రగడ సుబ్బారావు, కల్పనా చావ్లా, సునీత విలియమ్స్, తెస్సి థామస్, ఇందిరా హిందూజా,మేడం క్యూరీ, ఎంఎస్ స్వామినాథన్ మొదలైన శాస్త్రవేత్తలు )వేషధారణలను ధరించి పాల్గొన్నారు.ఇది ప్రతి ఒక్కరిని ఆకర్షించడం జరిగింది. తరువాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఏపీసీ చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ ఇంత చక్కటి అదుతేమైన ప్రాజెక్టులను తయారుచేసిన విద్యార్థులు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు మరియు శాస్త్రవేత్తల రూపాలను ధరించిన విద్యార్థులకు వారిని తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో శాస్త్ర విజ్ఞానం ఎంతో అదుతేంగా ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా ఆకట్టుకుంటుందన్నారు. అదేవిధంగా ప్రపంచాన్ని మన భారతదేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ రూపంలో సవరయ్య రూపంలో కూడా అదుతేలు స ృష్టించడం జరిగిందన్నారు. మన భారతీయ వైజ్ఞానిక పరంపరలో ఎంతోమంది శాస్త్రవేత్తలు భారతదేశం గురు స్థానంలో ఉండి ప్రపంచానికే అనేక రకాల శాస్త్రీయ నైపుణ్యాలను అందించడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థులను శాస్త్రవేత్తల రూపాలలో తయారుచేసిన ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా ప్రాజెక్టులు తయారుచేసిన మరియు ఎస్సే రైటింగ్ లో పాల్గొన్న క్విజ్ కాంపిటీషన్లో పాల్గొన్న ఉపన్యాస పోటీలలో పాల్గొన్న గెలుపొందిన విద్యార్థులందరికీ బహుమతులు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఇంకా నాగమణి, జివిఎన్ ప్రసాద్, జమున, పావని, నారాయణ,గణేష్, రాజ్యలక్ష్మి,రామారావు, గడ్డం శ్రీనివాస్, పద్మ, ,ప్రవీణ్, గుండారపు శ్రీనివాస్, పోషన్న, రాజయ్య, అల్లెం శ్రీనివాస్,మహాదేవి, సుజాత, సురేందర్, పాల్గొని ప్రాజెక్టులలో మేళాలో పాల్గొన్న మరియు శాస్త్రవేత్తల వేషధారణలో పాల్గొన్న మరియు ఇతర విద్యార్థులందరినీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా అందరూ అభినందనలు తెలిపారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com